

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 25-02-2026 పేజీలు : 16

## గొడ్డలితో నరికి..

### భార్యను హత్యచేసి

పారిపోయిన అత్యంత కిరాతకుడు భర్త

మధరమోని బాబు

అమృత మృతితో..

నోములలో అలుముకున్న

విషాదఛాయలు



16 పేజీలో...

## 'రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

పండ్ల మార్కెట్ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం శుభపరిణామం

రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పండ్ల రసాలతో అభిషేకం



16 పేజీలో...

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తావివ్వొద్దు
- పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు
- జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షలపై టెలీ కాన్ఫరెన్స్





రంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ) : ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తవ్వివకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు, ఎంపిడిఓలు, ఆర్.సి.లు, పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో

16 పేజీలో...

## ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు.....

మార్మోగిన జై సేవాలాల్ నినాదాలు.....

హాలియా మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ......

మహిళలు యువతుల సాంప్రదాయ ప్రదర్శనలు......

నూతన బంజారా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

2 పేజీలో...

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అక్కన్నపేట సర్పంచ్ ఉప సర్పంచ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 24 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్ర సర్పంచ్ సర్పంచ్ జన్నారపు సంపత్ ,ఉప సర్పంచ్ లంబ శ్రీలేఖ లు మంగళవారం రోజున స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి సర్పంచ్ ఉపసర్పంచ్ లను కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కన్నపేట అభివృద్ధికి అండగా ఉంటామని నేతలంతా ఐక్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అక్కన్నపేట గ్రామ మండలం అభివృద్ధి కోసమే కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ లో చేరామని మంత్రి అండదండలతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి మంత్రి



పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఆర్టీసీ కార్మికులు నా కుటుంబ సభ్యులని, ఈ ప్రభుత్వ భాగస్వామ్యులన్నారు. ఆర్టీసీ విలీనం ,కార్మిక సంఘాల గుర్తింపు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు. మిగతా అన్ని అంశాలు ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి దృశ్య ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని, ఆర్టీసీ కుటుంబ సభ్యులకు మీ మంత్రిగా ,మీ కుటుంబ సభ్యుడుగా, తెలంగాణ

16 పేజీలో...

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయండి



విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి - సీఎస్ రామకృష్ణారావు.

2 పేజీలో...

మాజీ మంత్రి కేటీఆర్ కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఘన స్వాగతం

నేరడిగొండ (విజన్ ఆంధ్ర) 24 : నేరడిగొండ మండల కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ టోల్ ప్లాజా వద్ద ఘనస్వాగతం పలికారు అనంతరం సన్మానించారు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం వద్ద కార్యకర్తలు భారీగా తరలివచ్చారు ఈ కార్యక్రమం లో దీ=ూ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్ పరీక్షల వద్ద 144 సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు జరిగే ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలోని 14 కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. 8,471 మంది విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మూసివేయాలని, మొబైల్ ఫోన్లు అనుమతించబడవని పేర్కొన్నారు. విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని ఎస్పీ సూచించారు.

### మల్యాల మండలం రాజారం కెనాల్ వద్ద

# మహిళ ఆత్మహత్య



మల్యాల. ఫిబ్రవరి 24( విజన్ ఆంధ్ర ): మల్యాల మండలం రాజారం గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకి ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు

మృతురాలు నూకపల్లి అర్బన్ కాలనీకి చెందిన అనూష. ఈమె కుటుంబం ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చి గత కొన్ని ఏళ్లుగా ఇక్కడే నివసిస్తోంది. మల్యాల మండలం రాజారం గ్రామ పరిధిలోని కెనాల్ వద్ద అనూష మృతదేహాన్ని గుర్తించారు. మంగళవారం ఉదయం విజయవాడ నుండి వచ్చిన కొందరితో నగదు (డబ్బుల) విషయంలో ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన అనూష, అవమాన భారంతో కెనాల్‌లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ 10వ తరగతి పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించి, లక్ష్యాలను సాధించే దిశగా మార్గ నిర్దేశం చేసే ఒక గొప్ప కార్యక్రమం అని అలంపూర్ శాసనసభ్యులు విజయుడు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు తలపెట్టిన గొప్ప యజ్ఞం. విద్యార్థులారా రండి, బాగా చదవండి. విజేతలుగా నిలవండి. బాగా చదవండి. 2.2 కోట్లు నగదు బహుమతులు పొందండని పిలుపు నిచ్చారు. ఈ పథకము తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ పాఠశాలల నుండి ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల కోసం మాత్రమే వర్తిస్తుంది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతకు భరోసా సీఎం సహాయనిధి



వెల్దండ/కల్వకుర్తి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర). సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు భరోసానిస్తోందని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. పేదల వైద్యానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంగళవారం సర్పంచ్ స్వగృహంలో గ్రామానికి చెందిన బాధితుడు టీ స్వరణ్ సింగ్‌కు రూ. 13,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆరోగ్య భద్రతకు పూర్తి భరోసా కల్పిస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ మండల అధ్యక్షుడు బొక్కల శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, రమేష్, శివరాజ్, ఎరుకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గ్రామపంచాయతీ కార్యాలయాన నిర్మాణాన్ని నిలిపివేయాలి

## డి ఈ ఓ కు గ్రామస్తుల వినతి.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి23విజన్ ఆంధ్ర);

పెద్దవూర మండలం పోతునూరు గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని నిలిపివేయాలని పోతునూరు గ్రామస్తులు సోమవారం డిఇఓ బిక్షపతి కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 40 సంవత్సరాల క్రితం పాఠశాల భవనం నిర్మించుటకు దాతల ద్వారా స్థలం సేకరించి ప్రాథమికోన్నత పాఠశాల నిర్మించుకున్నామని అన్నారు.ఇట్టి పాఠశాలలో ప్రస్తుత గ్రామ సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు పంచాయతీ భవనం నిర్మించుటకు పాఠశాల స్థలంలో జెసిబి ద్వారా పనులను ప్రారంభించారని విన్నయించారు ఇదే విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారికి



మండలం ప్రజా పరిషత్ అధికారికి చరమణి ద్వారా తెలియపరచగా తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదని తెలిపారన్నారు. విద్యార్థులకు ఆటంకం ఏర్పడుతుందని డీఈఓ కు వినయించారు. ఈ కార్యక్రమంలో నరసింహ తెలపాటి నాగరాజు , మద్దూరు సనంత్ కుమార్ రేపాగుల సాయికుమార్ కొలుపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు.....

### మార్మోగిన జై సేవాలాల్ నినాదాలు.....

### హాలియా మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ......

### మహిళలు యువతుల సాంప్రదాయ ప్రదర్శనలు......

### నూతన బంజారా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి23(విజన్ ఆంధ్ర); నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సోమవారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 28వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బంజారా భవనం లో బంజారా సమాజంలో అపూర్వ ఉత్సవాన్ని నింపింది.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా మహోత్సవంలో నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల బంజారా సోదర,సోదరిమణులు భారీగా పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన బంజారా భవనాన్ని ప్రారంభించి సంత్ సేవలాల్ మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్నారు.వేడుకల సందర్భంగా సోదర సోదరీమణులు తో కలిసి ఎమ్మెల్యే సాంప్రదాయ నృత్యాలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శని పేర్కొన్నారు.ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని సమాజంలో ఐక్యత భావం నైతిక విలువల పెంపుకు ఆయన చూపిన మార్గం శాశ్వతమని అన్నారు. బంజారా సోదర సోదరిమణులు సామాజిక,ఆర్థిక,విద్యారంగాలలో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు తండాలను గ్రామపంచాయతీలో గుర్తించి మౌలిక సదుపాయాల కల్పన విద్యా ఉపాధి అవకాశాల విస్తరణ కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు బంజారా మహోత్సవాలను ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందని సమాజంలో గిరిజనులు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వచ్చే సంవత్సరం నాటికి బంజర భవనానికి కావలసిన రోడ్డు మార్గం, డైనింగ్ హాల్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు సమాజ ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బంజారా యువత విద్య ఉపాధి రంగాల్లో ముందంజ వేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సేవాలాల్ మహారాజ్ జయంతిని వచ్చే సంవత్సరం నాటికి మద్దిమడుగులోని సుమారు 15 ఎకరాల భూమిలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా జయంతి వేడుకలను నిర్వహిస్తుందని అన్నారు. సంఘ నాయకులు ఐక్యంగా పనిచేస్తే సమాజం పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రాంచందర్ నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాణవత్.బాబురావు నాయక్, నల్లగొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోతు భగవాన్ నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగోతు రవి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ కోశాధికారి బాణవత్ సక్కు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అనుముల మండల అధ్యక్షులు సపావాత్ పాండు నాయక్, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రసాద్,పి.డి రాజ్ కుమార్, ఏ టి డి ఓ శ్రీనివాస్,స్థానిక హాలియా మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్,పిల్లి చంద్రకళ ఆంజనేయులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పానుగోతు దాకు నాయక్, వివిధ మండలాల తహసిల్దార్లు, వివిధ మండలాల ఎంపీడీవోలు,ఎస్ ఈ హేమలత,సత్యానందం, డి ఈ నిత్యానంద స్వామి, ఏ ఈ నవీన్, కాంట్రాక్ట్ ఎస్ హెచ్ కోరేసి, గిరిజన సర్పంచులు, గిరిజన నాయకులు, గిరిజన మహిళలు, గిరిజన యువతులు, గిరిజన యువకులు, గిరిజన బావోజీలు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో డ్రైనేజీ కాలువలో విద్యుత్ స్తంభం

మల్యాల. ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. గ్రామంలోని ఒక నివాస గృహం ముందున్న డ్రైనేజీ కాలువలోనే విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యుత్ స్తంభాలను రహదారి పక్కన సురక్షితమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి. కానీ, ఇక్కడ ఏకంగా మురుగు నీరు ప్రవహించే కాలువ మధ్యలోనే స్తంభాన్ని పాతారు. దీనివల్ల కాలువలో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన రావడంతో పాటు, దోమలు వ్యాపించి రోగాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో కాలువ నిండినప్పుడు లేదా విద్యుత్ తీగలు తెగి కాలువలో పడితే భారీ ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర పనులు చేయడం సరికాదని, వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ స్తంభాన్ని కాలువ నుండి తొలగించి సురక్షిత ప్రాంతానికి మార్చాలని ముత్యంపేట గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

## -మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



కౌడిపల్లి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ): కౌడిపల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.53 వేల చెక్కును మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారురాలు కుమ్మరి సుమలత మల్లికార్జున్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా సుహాసిన్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలాంటిదని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు సింగూర్ దేవేందర్, రమేష్ నాయక్, నాయకులు భూమయ్య పటేల్, కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, కిషోర్ గౌడ్, జగన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న మల్యాల రక్తదాత కుసుమ శ్రీకాంత్

మల్యాల. ఫిబ్రవరి 24( విజన్ ఆంధ్ర ): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పరి సత్తయ్య అనే వ్యక్తికి అత్యవసరంగా సర్జరీ నిమిత్తం రక్తం అవసరమైంది. ఈ విషయాన్ని గమనించిన బాధితుడి బంధువులు సాయం కోసం అభ్యర్థించారు. రక్తం కావాలనే సమాచారం 'మల్యాల బ్లడ్ డోనార్స్' వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియగానే, మల్యాల మండలానికి చెందిన రక్తదాత కుసుమ శ్రీకాంత్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. వెంటనే జగిత్యాల చేరుకొని సత్తయ్య సర్జరీ నిమిత్తం రక్తాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.



సమయానికి స్పందించి ప్రాణదాతగా నిలిచిన కుసుమ శ్రీకాంత్‌కు 'మల్యాల బ్లడ్ డోనార్స్' నిర్వాహకులు మరియు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

## ముగ్గులు సాంప్రదాయాలకు ప్రతీక డా. రవి నాయక్...



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి23(విజన్ ఆంధ్ర); శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా హాలియా మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆల్ ఇండియా బంజర సేవా సంఘం కార్యకర్తల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దాతల సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని,చక్కటి ముగ్గులు వేశారు. ఈ ముగ్గులను ముగ్గురు జడ్జెస్ ల ద్వారా పరిశీలించి ఐదుగురు విజేతలను నిర్ణయించారు. ఈకార్యక్రమానికి స్థానిక నిర్మల హాస్పిటల్ డైరెక్టర్ ఆల్ ఇండియా బంజర సేవ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.పానుగోతు రవి నాయక్ మొదటి బహుమతి రూ॥5555/-లు కె. జ్యోతి కి తన చేతులమీదుగా అందజేశారు.రెండవ బహుమతి డాక్టర్ అమృత నాయక్ రూ॥3333/-లు యం.కవిత,తృతీయ బహుమతి దాత.డా.సపావత్. పాండు నాయక్ రూ.॥2222/-లు యం. ఊర్మిళ,నాల్గొవ బహుమతి దాత. లావుడియా. రాజేష్ నిర్మల డిజిటల్ ఎక్స్ -రే హాలియ రూ॥1555/-లు జె. అఖిల,ఐదవ బహుమతి దాత. సపావత్.శివ నాయక్ మహాలక్ష్మి సెల్ పాయింట్ హాలియ రూ॥1,111/-లు అందజేశారు.ఈసందర్భంగా డా.రవి నాయక్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యకర్తలు సేవాలాల్ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమని అన్నారు.ముగ్గులు వేసిన ప్రతి ఆడపడుచులకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు వేసిన ముగ్గులు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగర్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యకర్తలు అశోక్ శివ ప్రదీప్ మంగత నీమా రాజేష్ రవి లాలూ జయలాల్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ, 12వ వార్డుల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అలంపూర్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో 11వ, 12వ వార్డుల్లో మంగళవారం భారీ వర్షాలు పడ్డాయి. దీంతో అక్కడికక్కడ పలు చోట్ల డ్రైనేజీల్లో నీటి నిల్వ ఏర్పడి సమస్యలు తలెత్తాయి. ఈ విషయం తెలుసుకున్న అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ వెంటనే స్థలానికి చేరుకుని, మున్సిపాలిటీ పరిశుద్ధ కార్మికుల సహాయంతో సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.



# అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కోసం కల్వకుర్తి న్యాయవాదుల దీక్ష

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఫిబ్రవరి 24: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా కల్వకుర్తి కోర్టు ఆవరణలో స్థానిక న్యాయవాదులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్రం, దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర వర్గాల ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ చట్టాలు ఉన్నట్లే న్యాయవాదులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని పేర్కొన్నారు. అలాంటి చట్టం అమల్లోకి వస్తేనే న్యాయవాదులకు భద్రత కలుగుతుందని అన్నారు.

నిన్న ప్రారంభమైన పాదయాత్ర భూత్పూర్ నుంచి సెక్రటేరియట్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 14 కోర్టుల న్యాయవాదులు ఈ ఉద్యమంలో భాగస్వాములవుతున్నారని చెప్పారు.



ఈ దీక్షలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. నరేందర్ రెడ్డి, చిందం కృష్ణయ్య, జంగయ్య, ప్రశాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో

# శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి దేవస్థానం విగ్రహం ప్రతిష్టన

విజన్ ఆంధ్ర పాల్వంచ ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం గుడిపాడు (రామచంద్రాపురం) గ్రామంలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ చీ.సురేష్ రెడ్డి (చీూ=) ఆధ్వర్యంలో శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి దేవస్థానం విగ్రహం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొత్తగూడెం సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి వేద పండితులు అర్చకులు సాదరంగా ఆహ్వానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు..



ఎమ్మెల్యే మాట్లాడు అతి పురాతన చరిత్ర కలిగిన విశిష్ట ఆలయాన్ని అద్భుతంగా నిర్మించి పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మహోత్సవం కార్యక్రమానికి అద్భుతంగా ముస్తాబు చేస్తున్నా చీ.సురేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు కుటుంబ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అలయ అభివృద్ధితోపాటు ఈ చుట్టుపక్కల ఉన్నటువంటి గిరిజన గ్రామాలు కూడా అద్భుతంగా అభివృద్ధి చెందాలని తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈవో , సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా మేయర్ , స్థానిక సిపిఐ నాయకులు, ప్రముఖులు గ్రామస్తులు, పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కీర్తిశేషులు ధర్మారపు ఉప్పలయ్య వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

తుంగతుర్తి, ఫిబ్రవరి 24( విజన్ ఆంధ్ర) కీర్తిశేషులు ధర్మారపు ఉప్పలయ్య (మాజీ సర్పంచ్, రామానుజపురం -- మహబూబాబాద్ జిల్లా) 2వ వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు సహాయం చేయాలనే వారి ఆశయాన్ని కొనసాగిస్తూ, వారి జ్ఞాపకార్థం ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలురు--బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, స్కేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ధర్మారపు ఉప్పలయ్య గారి సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్వాల ప్రవీణ్ కుమార్, మందడి కవిత, పీడీ కొండగడుపుల యాకయ్య, ఉపాధ్యాయులు గుజ్జ భాస్కర్, సహదేవ్, రాజు, కొండ పరశురాం తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముదిరాజ్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జిగా మంత్రి గణేష్



బాన్సువాడ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర). ముదిరాజ్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జిగా మంగళవారం మంత్రి గణేష్ నియమించి నట్లు కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భూపాల్ విజయనంద్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గణేష్ మాట్లాడుతూ. ముదిరాజ్ సంఘ పెద్దలు నాయకులు తన పై నమ్మకం తో బాన్సువాడ నియోజకవర్గం ముదిరాజ్ ఇన్చార్జిగా నియమించి నందు కు వారికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ కుల బలోపితం కొరకు నిరంతరం శ్రమిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అనునిత్యం కృషి చేస్తానని ఆయన అన్నారు. ముఖ్యం గా రాజకీయ రంగం లో ముదిరాజ్ కుల స్తులను బలోపితం చేస్తూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థ జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ముదిరాజ్ కులస్తులను ఎన్నికల బరిలో దించి రాజకీయం గా అందర్నీ చైతన్య పరచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతి ఘటనపై ముస్తాబాద్‌లో బహుజన సంఘాల ఆందోళన

## చిన్నారి మృతి ఘటనపై ముస్తాబాద్‌లో బహుజన సంఘాల ఆందోళన నిందితులకు కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వానికి డిమాండ్

## నిందితులకు కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వానికి డిమాండ్



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో బహుజన సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న కుల వివక్ష ఘటనలో చిన్నారి మృతి చెందడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకుల వివరాల ప్రకారం, జాతరకు దర్శనం కోసం వెళ్లిన రజక కుటుంబాన్ని గుడిలోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ కులం పేరుతో అవమానించడమే కాకుండా దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనలో రెండు నెలల చిన్న పాప మృతి చెందడం అత్యంత దుర్ఘటనగా పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి, తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, కన్ని రెడ్డి లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ ఇంకా కుల వివక్ష కొనసాగడం బాధాకరమని మండిపడ్డారు. దేవుని ముందు అందరూ సమానమని, కుల ఆధారంగా ఆంక్షలు విధించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన చిన్నారి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో ఎవరైనా వివక్షకు పాల్పడితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల ఉపాధ్యక్షుడు ఆల్వాల వేణు, పట్టణ అధ్యక్షుడు శేరయ్య, జాతీయ బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, బిసి జేఏసీ మండల అధ్యక్షుడు కొండ యాదగిరి, దీటి నర్సింలు, మనోహర్ బిక్షపతి, అఖిల భారత రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కరాజు పరశురాములు, చీకోడు సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, ఎస్టీ నాయకులు మధునాయక్, నర్సింహా నాయక్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

## ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

## నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాల ను నివారించేందు కు పూర్తి అవగాహన కలిగి ఉండాలి



బాన్సువాడ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర). రోడ్డు భద్రత మాదగద్రవెల నివారణ పై అవగాహన కార్యక్రమం మంగళవారం కొల్లూర్ గ్రామం పాఠశాల లో నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి ( డి టి ఓ) జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, నాగారం ప్రాథమిక స్కూల్ లో రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ సర్పంచ్ నాందేవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాని కి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ [illegible]

ఈ సందర్భంగా మాట్లాడుతూ. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణం గా జరిగే ప్రమాదాల ను నివారించేందు కు ట్రాఫిక్ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ మాట్లాడుతు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విగ్రహాలు వద్దు ఉద్యోగాలు కావాలి - ముఖ్యమంత్రికి నిరుద్యోగుల విజ్ఞప్తి

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఫిబ్రవరి 24: తెలంగాణ రాష్ట్రంలో విగ్రహాల పేరుట 50గా0 వేల కోట్లు తో విగ్రహాల ఏర్పాటు కాకుండా నిరుద్యోగ సమస్యను తీర్చాలని, అలాగే తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాలు రాకుండానే వయసు మీరు పోతున్నారని నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి. సత్య గౌడ్ సెక్రటరీ జెనరల్ బిఆర్ నర్సింగరావు మంగళవారం పత్రికలు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

**తెలంగాణ తెచ్చుకుంది ఇందు కేనా ?**

నీళ్ళు నిధులు ఉద్యోగాలు వస్తాయని ఆశతో తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తెలంగాణ వ్యాప్తగా వ్యాయమ నిరుద్యోగులు రోడ్ల మీద కబడ్డీ, ఖో - ఖో వాలీ బాల్ క్రీడలు ఆడి ఉద్యమాలు చేశారని, గత బి.ఆర్.ఏస్ ప్రభుత్వంలో వ్యాయమ నిరుద్యోగు లను నియమించకుండ నిర్లక్ష్యం చేశారని ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయమ విద్య డిప్లొమా చేసిన వారు 45,763 మంది కాగ వ్యాయామంలో డిగ్రీ చేసిన వారు 32,765 ,మరియు వ్యాయామంలో పీ.జి చేసిన వారు 17,223 మంది నిరుద్యో గులుగా ఉన్నారని, వ్యాయమ నీరుద్యోగులు డిసెంబర్ నెలలో 21,231 మంది ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండానే పదవీ విరమణ అయ్యారని వారు వేదన వ్యక్తం చేసారు.

**ఉమ్మడి రాష్ట్రంలోనే ఉద్యోగాలు**

ఇది ఇలా ఉండగా 1984-85 లో మాజి ముఖ్య మంత్రి నందమూరి తరక రామా రావు హయంలో నెలకు 398/- కన్సాలిడేటెడ్ వేతనంతో ప్రతి ప్రైమరీ,ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యా యులతో పాటు వ్యాయమ ఉపాద్యా యులు నియమించి నాటి నిరుద్యోగ సమస్యను తీర్చగా నేడు ఆనాటి ఉపాద్యాయులు ఎన్.టీ.ఆర్.ను దేవునిగా కొలుస్తున్నారని వారూ గుర్తు చేశారు. గత ఏం. ఎల్. ఏ ఎన్నికల హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పార్ట్ టైం కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ గెస్ట్ ఫ్యాకల్టీ వాళ్లందర్నీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**దుర్భర స్థితి లో డైట్ ఉద్యోగులు**

రాష్ట్ర వ్యాప్తంగా డైట్ కళాశాలల్లో గెస్ట్ ఫాకల్టీ,కాంట్రాక్టుగ పనీ చేస్తున్న గత ఎనిమిది నెలలుగా వేతనాలు లేకుండా పస్థు లుంటు న్నారాని, గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగుల్ని కాంట్రాక్టు విధానంలో నియ మించాలని వి. సత్యగౌడ్, బి. ఆర్. నర్సింగ్ రావు ముఖ్య మంత్రిని కోరారు. గత బి.ఆర్. ఎస్.ముఖ్య మంత్రి హామీ ఇచ్చ బి..ఆర్.ఎస్ ప్రభుత్వఓ మోసం చేసిందని,రాష్ట్ర వ్యాప్తంగా పనీ చేస్తున్న డైట్ గెస్ట్ ఫాకల్టీ, ఉద్యోగులు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు వయసు మీరు పోవటంతో వేరే ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందని,ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జోక్యం చేసుకొని డైట్ కళాశాలలో గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగుల్ని కాంట్రాక్టు విధానంలో కొనసాగించాలి వారు విజ్ఞప్తి చేసారు.

**ఇలా చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రైమరీ, ఉచ్చతర,ఉన్నత పాఠశాలలు, నెలకు రూ, 10,000/- జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో నెలకు రూ, 25,000/- డిగ్రీ మరియు "డైట్ కళాశాలల్లో " సబ్జెక్ట్ ఉపాధ్యా యులతో పాటు వ్యాయామ డైరెక్టర్లకు రూ, 50,000/- వరకు కన్సాలిడేటెడ్ వేతనంతో నిరుద్యోగ సబ్జెక్ట్ ఉపాధ్యాయు లతో పాటు వ్యాయామ డైరెక్టర్లు గా నియమిస్తే రేవంత్ రెడ్డి సర్కారకు మంచి పేరు వస్తుందని వి.సత్యగౌడ్, నర్సింగ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## మర్రి సంతోష్ సేవా కార్యక్రమం

### - అంగన్వాడికి కుర్చీలు, న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

అనంతగిరి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : ఖానాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మర్రి సంతోష్ సేవా కార్యక్రమాలతో మరోసారి ముందుకు వచ్చారు. గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల కోసం తన సొంత ఖర్చులు రూ.10,000 తో 15 కుర్చీలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం న్యూట్రిషన్ కిట్లను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధి, గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని మర్రి సంతోష్ తెలిపారు.అంగన్వాడి టీచర్ దేవేంద్ర, ఆయా రవణ మాట్లాడుతూ కేంద్రానికి అవసరమైన సదుపాయాలు కల్పించినందుకు మర్రి సంతోష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ యువకులు, మహిళలు ,సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధికి మర్రి సంతోష్ ఎల్లప్పుడూ ముందుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాదె రామారావు, ఉయ్యాల రాంప్రసాద్, గాదె మహేష్, పూలదాసు రామయ్య, ఐతనబోయిన సురేష్, కంటూ గోపి, కంటూ నరేష్, గాదె సైదులు, రెడ్డబోయిన వీరబాబు, గోవింద మహేష్ ,గాదె సైదిబాబు, పిట్టల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి ఐటిఐ లో నైపుణ్య శిక్షణ ప్రారంభం

### - నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### కళాశాల ప్రిన్సిపాల్ డి. తిరుపతి రెడ్డి




మర్పల్లి ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం అయిన ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 (పీఎంకేవీవై 4.0) కింద వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి ఐటీఐలో అసిస్టెంట్ టెక్నీషియన్ -- స్ట్రీట్ లైట్ ఇన్‌స్టాలేషన్ అండ్ మెయింటెనెన్స్ మూడు నెలల కోర్సుకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డి. తిరుపతి రెడ్డి మంగవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సులో మొత్తం 40 మంది శిక్షణార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించబడుతుందని ఆయన వివరించారు. శిక్షణలో భాగంగా స్ట్రీట్ లైట్ల అమరిక, నిర్వహణ, లోపాల గుర్తింపు, భద్రతా ప్రమాణాలు, ప్రాయోగిక పాఠాలు వంటి అంశాల్లో సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్, మౌలిక వసతుల రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కోర్సు యువతకు మంచి అవకాశంగా నిలుస్తుందని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్,8500463608 ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కాంగ్రెస్ నాయకులు

వెంకటాపురం( నూగూరు)ఫిబ్రవరి 24( విజన్ ఆంధ్ర)ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రము లోని చర్చిపేట పురవీధుల్లో మంగళ వారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుండి రూ .20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు , మాజీ వైస్ ఎంపీపీసయ్యద్ హుస్సేన్, జిల్లా బ్లాక్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు (శివ)కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ప్రజా ప్రభుత్వం అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షర్పుఉద్దీన్, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు, యువనేత చిట్టెం సాయి,సాయి క్రిష్ణ ,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశాయిపేట్ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదం పొందిన సర్పంచ్



బాన్సువాడ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన రేణుక ఎల్లమ్మ మొదటి వార్షికోత్సవంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తల్లి ఆశీర్వాదం స్వీకరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు గత రెండు మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలు హోమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నారు. దీంతో గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం ఏర్పాటు అయినట్లుగా గుర్తించి తల్లికి ప్రత్యేక పూజలు హోమ కార్యక్రమాలు యజ్ఞాలు నిర్వహించి రంగా రంగా వైభవం గా పండగ వాతావరణం లో రేణుక మాత మొదటి వార్షికోత్సవం జరుపుకోవడం గౌడ కులస్తులకు శుభపరిణామంగా ఉంది.

**నేడు రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు....**

దేశాయిపేట్ గ్రామంలో నేడు ప్రతి ఒక్క గౌడ కులస్తులు గ్రామస్తులు అందరు కలిసి బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు గౌడ సంఘం సభ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. సందర్భంగా ప్రతి ఒకరు బోనాలతో తరలి రావాలని వారు కోరారు. రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదంతో గ్రామంలోని చిన్న పెద్ద వృద్ధులకు సైతం సకల ఆరోగ్యం ఆయురారోగ్యంతో ఉండే విధంగా పాడిపంటలు పుష్కలంగా పండి ప్రతి ఒక్కరు సంతోషం గా ఉండే విధంగా తల్లి దీవించాలని మొక్కులు చెల్లించారు.

## రజకుల ప్రాణానికి విలువ లేదా...?

### -కులం వివక్షత పై ఆగని దాడులు.
### -రెండు నెలల చిన్నారిని చిదిమేసిన వైనం.
### -న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘ నాయకుల డిమాండ్

అనంతగిరి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): పసిప్రాణాన్ని బలిగొన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ రజక సంఘ నాయకులు గరిడేపల్లి రాము డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కొమురెల్లి అనే గ్రామంలో గణేష్ మౌనిక దంపతులకు జన్మించిన రెండు నెలల చిన్నారి అగ్రకుల నాయకుల ఆకృత్యాలకు బలి అయిన సంఘటన విషయం విధేయతమే. ఈ విషయంపై రజక సంఘం నాయకుడు రాము మాట్లాడుతూ దళితురాలు ఒక జాతరలో దైవదర్శన కోసం వెళ్ళిన సందర్భంలో సంబంధిత వ్యక్తులపై దైవదర్శనం కల్పించకుండా రెండు నెలల చిన్నారితో వచ్చిన మహిళపై విచక్షణ రహితంగా దైవదర్శనానికి అనుమతించకుండా ఆమెపై దాడి చేశారు దేవదర్శనానికి వెళ్లిన సదరు మహిళ కుటుంబం తో శ్రీనివాసరెడ్డి సతీష్ లు గుడి లోపలికి వెళ్లాలంటే రొక్కం చెల్లించాలని డిమాండ్ చేశారు సదరు బాధిత మహిళ డబ్బులు ఎందుకు చెల్లించాలని దైవదర్శనానికి ఉచిత అనుమతి ఇవ్వాలని వారితో వాగ్వాదానికి దిగారు ఈ నేపథ్యంలో శ్రీనివాసరెడ్డి , సతీష్ రెడ్డి అను వ్యక్తులు వారినీ గుడి లోపలకి అనుమతించడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ సదరు మహిళా కుటుంబంపై బాగ్వాదానికి దిగారు ఈ నేపథ్యంలో ఇరు వర్గాలకు వాగ్వాదం చోటుచేసుకోవడంతో మహిళపై శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి అనుచరులతో దాడి చేశారు. కాగా మహిళా ఒడిలో ఉన్న రెండు నెలల చిన్నారి శ్రీనివాసరెడ్డి అతని అనుచరులతో చేసిన దాడిలో మృతి చెందింది. కాగా ఈ చిన్నారి మృతిపై తల్లిదండ్రులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు అగ్రవర్గ అహంకారంతో ఉన్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అగ్రకులవర్గ న్యాయాధితను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సదరు తల్లిదండ్రులు కోల్పోయిన పసిపాప ప్రాణాన్ని ఈ అగ్రకుల వర్గాలు తెచ్చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. కులవర్గాలను అడ్డం పెట్టుకొని రాజ్య పాలన సాగిస్తున్న వ్యక్తులను వెంటనే ప్రభుత్వ పరంగా శిక్షించి సదరు బాధిత కుటుంబం చిన్నారికి న్యాయం చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## తానూర్ మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ శ్రీకారం

తానూర్, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మంగళవారం భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు,?మండలంలోని ఎల్వత్, వాడోన, కొలూర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు, అనంతరం ఎల్వత్ గ్రామంలో రూ, 2 లక్షల నిధులతో చేపట్టనున్న గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు,?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు,

?గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు,?కేంద్ర ప్రభుత్వం విద్యా రంగం మరియు మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు,?మహిళా సంఘాలకు అవసరమైన



అన్ని వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు,?ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. మాధవరావు, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, చక్రధర్ పటేల్, మారుతి, మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్ పాల్గొన్నారు. అలాగే ఐకేపీ సీసీలు భోజన్న, సరస్వతి, పోశెట్టి, వీవో అధ్యక్షురాలు శోభాబాయి, వీవోఏ ముత్యం, వివిధ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్ర్రాన్ని పరిశీలించిన గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్

గజ్వేల్, 24 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గల బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మా బాయ్ నర్సింగరావు మంగళవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు బస్తీ దవాఖానలోని వివిధ గదులను వైద్యాధికారిణితో కలిసి స్వయంగా పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ దవాఖానకు వచ్చే రోగుల సంఖ్య ఎంత ఉంటుంది? ఏయే రకమైన వ్యాధులతో ప్రజలు ఎక్కువగా వస్తున్నారు? అన్న వివరాలను వైద్యులను అడిగి ఆరా తీశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన వైస్ చైర్ పర్సన్, అక్కడ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, బస్తీ దవాఖానలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### -కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి



గంభీరావుపేట ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావు పేటలో కెరీర్ గైడ్ ఇన్ సెల్ ఆధ్వర్యంలో జాబు మేళా నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ గంభీరావుపేట డిగ్రీ పూర్తి చేసుకున్నవారు మరియు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని, తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో ఫిబ్రవరి 26 గురువారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. 26 సంవత్సరాలు మరియు ఆ లోపు వారు అర్హులు మరిన్ని వివరాలకు కళాశాల కెరీర్ గైన సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మొబైల్ నెంబర్ 9491598584, కంప్యూటర్ అధ్యాపకులు కృష్ణ ప్రసాద్ మొబైల్ నెంబర్ 9704118815 లను సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం

### కలెక్టరేట్ ఏవో భూపాల్





గద్వాల ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : గ్రామ స్థాయిలో మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేసి దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఏవో భూపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,

మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా,పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను అధికారులు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి క్షేత్రస్థాయిలో వివరాలను యాప్‌లో నమోదు చేసి,జియో–ట్యాగ్‌తో లైవ్ ఫోటోలు అప్‌లోడ్ చేయడం ద్వారా నకిలీ దరఖాస్తులకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు. యాప్ ద్వారా నమోదు చేసిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై తక్షణమే అప్‌డేట్ అవుతుందని వివరించారు. సమర్పించిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్ల స్థాయిలో పరిశీలనకు వెళ్లి,అక్కడ దరఖాస్తుల వివరాలు,పత్రాలను వెరిఫికేషన్ చేసి తుది ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఆదాయ,నివాస, కుల,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ధృవపత్రాలు వంటి సేవల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం పొందేలా ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు. పూర్తిగా డిజిటల్ విధానంలో పరిశీలన నిర్వహించడం వల్ల సేవలు త్వరితగతిన పూర్తవుతూ, పారదర్శకత పెరిగి ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన సేవలు అందుతాయని వివరించారు. ఈ శిక్షణలో భాగంగా యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు,ఫోటో అప్‌లోడ్,రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి,యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,గ్రామ పరిపాలన అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించాలని తహసీల్దార్‌కు ఝరి(బి) గ్రామ రైతుల వినతి పత్రం



తానూర్, ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రమైన తానూర్ లోని తహసీల్దార్ కార్యాలయంలో ఝరి(బి) గ్రామ రైతులు వినతి పత్రాన్ని అందించారు, సోమవారం రాత్రి కురిసిన వర్షానికి చేతికి వచ్చిన మొక్కజొన్న పంట నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, తమను ప్రభుత్వం తరుపున పంటనష్టం సర్వే చేపట్టి పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం జీవో నెంబర్ 25 ను సవరించాలి

**కామారెడ్డి జిల్లా ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్......**

**నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన వ్యక్తం చేశారు......**

**లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.....**



బాన్సువాడ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర). తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలని మంగళవారం ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బాన్సువాడ పట్టణం లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా అయ్యల సంతోష్ మాట్లాడుతూ. వేసవి కాలం లో రేషనలైజేషన్ చేస్తున్నందున ప్రభుత్వం జీవో నెంబర్ 25 ను సవరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తం గా ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించిన తర్వాతనే రేషనలైజేషన్ చేయాలని అన్నారు. ఎస్ జి టి ఉపాధ్యాయుల సమస్యల ను పరిష్కారం కావాలంటే ఎస్ జి టి ఉపాధ్యాయులు ఐక్యం గా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ జి టి సంఘం నాయకులు శ్రీకాంత్ చంద్రకాంత్, శ్రీనివాస్ రావు, సుధాకర్ గౌడ్, నిఖిల్, రవీందర్ ప్రవీణ్ కుమార్, స్వర్ణలత, అక్బర్, సవిత, సుకన్య, లలిత, చంద్రకళ, సౌమ్య,హాఫిస్, సుల్తానా, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయండి

**విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి**

**- సీఎస్ రామకృష్ణారావు.**



మహదేవపూర్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 1544 మంది, వృత్తి విద్యా కోర్సుకు 298 మంది, 2వ సంవత్సరం లో 1586 మంది, వృత్తి విద్య కోర్సుకు 350 మంది మొత్తం 3778 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 తరగతి పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3544 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డీఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డిపిఓ శ్రీలత, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టిఓ మహమ్మద్ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

## బోంద్రేట్ లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏవో



తానూర్,ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మొక్కజోన్న, జోన్న, శనగ పంటలు దెబ్బతిన్నాయి, బోంద్రేట్ లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి(ఏవో) మనీషా సోమవారం పరిశీలించారు, సర్పంచ్ రవీందర్ పటేల్ సిందే, ఏఈఓ రమేష్ లతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో మొక్కజొన్న, శనగ పంటల నష్టాన్ని అంచనా వేశారు, గాలిదుమారంతో కూడిన వర్షం వల్ల పంటలు నేలకొరిగాయని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఈ సందర్భంగా వేడుకున్నారు, పంట నష్టం వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏవో రైతులకు భరోసా ఇచ్చారు.

# నేడు నీటి సరఫరా బంద్

## మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

గద్వాల ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేవులపల్లి, ధరూర్ మండలంలో నీటి శుద్ధి కర్మాగారం శుభ్రపరచడం జరుగుతున్నది. కావున ఈ నెల 25 వ తేదీన నీటి సరఫరా ఉండదని, ఆ తర్వాత యధావిధిగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తుకి వెలుగు

## -ASU జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్



ఉట్నూర్ : ఉట్నూర్ మండలం నర్సాపూర్ (బి) ఆశ్రమ బాలికల పాఠశాలలో 10వతరగతి విద్యార్థినిలకు ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ పార్ట్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు. అయన మాట్లాడుతు ప్రపంచాన్ని మార్చగలిగే ఆయుధం చదువు ఒకటే అని విద్యార్థినులు సమయం పాటిస్తూ చదువు మీద ఫోకస్ చేస్తూ మీ యొక్క ఉజ్వల భవిష్యత్తును మీరే పునాదులుగా నిలవాలి. చదువులతల్లి సరస్వతి, పులే సావిత్రిబాయి స్ఫూర్తితో చదువుని ముందు కొనసాగించాలి. చదువుకునే విద్యార్థులకు తోచిన సహాయం చేయడానికి ఆదివాసి విద్యార్థి సంఘం అండగా ఉంటుందని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ ప్రకాష్ సార్,-శాఖ జిల్లా వర్కింగ్ ప్రసిండెంట్ కనక గణేష్, యూత్ నాయకులు లక్ష్మణ, ఉమేష్,-శాఖ నాయకులు కుంరం సత్యపాల్, సామాజిక నాయకులు మెస్రం సంతోష్, కోడప లింగు, కోట్నాక్ శ్రీరామ్ పుస్నాక్ జుగాదిరావు, సంతోష్ పాఠశాల సిబ్బంది నర్సపూర్ యూత్ సభ్యులు విద్యార్థుల పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

## -46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

## కొత్వాల విమలాదేవిని సన్మానించిన మెప్మా సిబ్బంది



విజన్ ఆంధ్ర పాల్వంచ ప్రతినిధి : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనీ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లోని లిపాత పాల్వంచ 46వ డివిజన్‌లి నుండి కార్పొరేటర్‌లి గా ఎన్నికైన లిరాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, ఐజమీా మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి సతీమణి లికొత్వాల విమలాదేవిలి ని మంగళవారం లిపట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మాలి, ఆధ్వర్యంలో శాలువా, బొకే, స్వీట్లతో లిఘనంగా సన్మానించారులి. ఈ సందర్భంగా లికొత్వాల విమలాదేవిలి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు, తద్వారా లిఆర్థిక స్వలంబనలి లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లిమెప్మా-ాణవీజ చంద్రశేఖర్ బాబు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ జీ శాంత కుమారి, ఎ నాగమణి, దీ సరితా, అమ్మ దీవెన పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ా ప్రవళిక, స్వరూప, నాగమణి, ఖాఖీ ్రా సునీతా, సమాఖ్య ప్రతినిధులులి, తదితరులు పాల్గొన్నారు.

# తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

తానూర్, ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఫణి రాజశేఖర్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన పరీక్షల నిబంధనలు మరియు ఇతర వివరాలను వెల్లడించారు, ప్రథమ సంవత్సరం నుంచి 104 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 73 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు, పరీక్షలను హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి బోర్డు అధికారులు సీసీ కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారని తెలిపారు, పరీక్షల నిర్వహణ కోసం డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా టి. శ్రీనివాస్ ను ఇంటర్ బోర్డు నియమించింది, ??విద్యార్థులు ఉదయం 8:30 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి,
?పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు,?పరీక్షల ఏర్పాట్ల పరిశీలన అనంతరం, రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు, పోటీల్లో రజత పతకాలు సాధించిన విద్యార్థులు శివప్రసాద్, గంగా ప్రసాద్‌లను అభినందిస్తూ సత్కరించారు.



# 300 కోట్ల విలువైన 13 ఎకరాల లావణ్య పట్టా భూమిని కాపాడాలి

## నిజాంపేట్ సర్వే నం. 325/A, B, C భూమిపై హైకోర్టులో తక్షణ అప్పీల్ వేయాలి

## -- అడిషనల్ కలెక్టర్‌కు ఆకుల సతీష్ వినతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 325/ూ, 325/దీ, 325/జలో ఉన్న సుమారు 13 ఎకరాల ప్రభుత్వ లావణ్య పట్టా భూమిని రక్షించేందుకు తక్షణమే హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆకుల సతీష్ అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. ఫిర్యాదుపై స్పందించిన అడిషనల్ కలెక్టర్, సంబంధిత అధికారులకు పూర్తి రికార్డులు సేకరించి ప్రభుత్వ తరఫున హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, నిజాంపేట్ గ్రామంలోని 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమి ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లే ప్రమాదం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ.300 కోట్లకు పైగా ఉ



ంటుందని అంచనా వేశారు. గతంలో సంబంధిత ఎమ్మార్వోలు ఈ భూమి యాజమాన్య హక్కులు, హెచ్ఎండీఏ అనుమతులపై అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్లు (బ్రా చీశీం. 11920/2020, 11110/2020 ఀ 11897/2020) దాఖలు చేసినట్లు తెలిపారు. అయితే, గత మూడు సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ సరైన ఆధారాలు సమర్పించకపోవడం వల్ల ఇటీవల కోర్టు తీర్పు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా వచ్చినట్లు సమాచారం అందిందన్నారు. అదేవిధంగా, 2020 ఆగస్టులో అప్పటి బాచుపల్లి ఎమ్మార్వో ఈ భూమి ప్రభుత్వ భూమేనని స్పష్టం చేస్తూ, ఎలాంటి ఎన్‌వోసీలు లేకుండానే హెచ్ఎండీఏ అనుమతి (చీశీ. 00024/ూ/్రశ్రీస్త్ర/ఎవీణూ/2018) తీసుకున్నట్లు పేర్కొని, భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖ రాసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ విలువైన భూమిపై నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశముందని పేర్కొంటూ, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి ఆధారాలతో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసి భూమిని ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లకుండా అడ్డుకోవాలని కోరారు. అలాగే, ప్రభుత్వ భూమిని రక్షించిన అనంతరం ప్రజా ప్రయోజనం దృష్ట్యా అక్కడ మినీ స్టేడియం లేదా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లే విధంగా కొందరు అధికార పార్టీ నేతలు ప్రభావం చూపుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం, హైడ్రా, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసు నమోదు చేయాలి...

## బార్ కౌన్సిల్ మెంబర్ రామారావు..

బోధన్, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర) : న్యాయవాది కళ్యాణి పై దాడి చేసిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బార్ కౌన్సిల్ మెంబర్ రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విచ్చేసి మాట్లాడారు. ఏదైతే రెండు రోజుల క్రితం రుద్రూర్ మండల కేంద్రంలో న్యాయవాది కళ్యాణి పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. దుండగుల బారి నుండి బాలున్ని రక్షించబోతే దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. స్థానిక పోలీసులు నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయకుండా, బెయలబుల్ కేసులు నమోదు చేసి కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసు విషయమై బుధవారం రాష్ట్ర డీజీపీ ని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

లికేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పరామర్శలి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ భాధిత న్యాయవాది కళ్యాణి ని ఫోన్ లో పరామర్శించారు. అధైర్యపడవద్దని భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సమావేశంలో బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు దేశాయ్, కోశాధికారి కోటేశ్వర్ రావు, మాజీ అధ్యక్షులు పోశెట్టి, న్యాయవాదులు సమ్మయ్య, ధర్మయ్య, రమేష్, అనిల్, శ్రీనివాస్, అజయ్, పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పేరుతో రైతులను మోసం చేస్తున్నారు

### ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలైనా కాలువల భూసేకరణ జరగలేదు

### బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తూ రైతులను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లో మంగళవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తన సహచరులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డం పెట్టుకొని రాజకీయ దుర్మార్గానికి పాల్పడి రైతులను గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గౌరవెల్లి ప్రాజెక్టును రాజకీయంగా వాడుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని, గత రెండున్నర సంవత్సరాల కాలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సాధించిన అభివృద్ధి, చేసింది ఏమీ లేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిగా గత బిఆర్ఎస్ ప్రభుత్వమే 90 శాతం పనులను పూర్తి చేసిందని ప్రస్తుతం ప్రాజెక్టు కింద కాలవల పనులను భూసేకరణ చేయడానికి కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని రైతు భరోసా మున్సిపల్ ఎన్నికలు కాగానే ఇస్తానన్న ప్రభుత్వం మాట తప్పిందని ఇలా అనేక సార్లు రైతులను మోసం చేసింది తప్ప ఇవ్వలేదని ఇప్పటికైనా ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, పాక శ్యామ్ సుందర్ గౌడ్, అరవింద్, యాస శ్రీనివాస్ ఇతర బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



తెలకపల్లి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) మంగళవారం మండల కేంద్రంలోని ఎస్. ఆర్ . పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి ఉపాధ్యాయుల చక్కటి వేషధారణ, బోధించే విధానం వారి ఒక్కరోజు పరిపాలనకు మంచి అభినందనలు లభించాయి. అనంతరం నిర్వహించిన అభినందన సభలో చక్కగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు ప్రధాన చేశారు. విద్యార్థి డీఈవోగా కె సహస్ర, ఎంఈఓ గా సాత్విక్, ప్రిన్సిపల్ గా సిద్ధార్థ, రితీష్ , వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ తోపాటు మరికొందరు మంది విద్యార్థి ఉపాధ్యాయులు గా బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంగీతలక్ష్మి తోపాటు వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లుకున్న నిర్లక్ష్యం -పిచ్చి మొక్కలతో అల్లుకున్న విద్యుత్ స్తంభం

ముత్తారం,ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర) :ముత్తారం మండల కేంద్రం సమీపంలోని అడవి శ్రీరాంపూర్ పరిధి బేడ బుడగ జంగాల కాలనీ పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి చుట్టూ పిచ్చి చెట్లు విచ్చల విడిగా పెరిగి వాటి తీగలకు ప్రమాద కరంగా అల్లుకున్నాయి.అధికారులు పట్టించు కోకపోవడం మూలాన గాలులు వచ్చినప్పుడల్లా తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.చెట్ల తీగలకు విద్యుత్తు సరఫరా అయితే మనుషులకు,మూగజీవాల కు ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు.సంబంధిత అధికారులు చొరవ్యం చేసుకుని తీగల తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా

# నోట్ బుక్స్ పంపిణీ



మల్హర్, ఫిబ్రవరి 24 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా తాడిచెర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందారపు రాకేష్ ఆధ్వర్యంలో తాడిచెర్ల ఎంపీపీ ఎస్సీ కాలనీ స్కూల్లో, రామారావు పల్లి స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసారపు సురేందర్, ఆకుల రాకేష్, జంజర్ల ప్రశాంత్, గుగ్గిళ్ళ రాజ్ కుమార్, ఇందారపు రంజిత్, ఇందారపు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూర మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా సతీష్...



బోధన్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : సాలూర మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోధన్ నియోజకవర్గం సాలూర మండల సర్పంచ్ల ఫోరమ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం సాలూర మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ ల ఫోరమ్ నూతన అధ్యక్షులు గా కొప్పర్తిక్యాంపు సర్పంచ్ మేదరమెట్ల సతీష్, ఉపాధ్యక్షులుగా ఫతే పూర్ సర్పంచ్ షేక్ నూర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా సాలూర క్యాంపు సర్పంచ్ దొండేటి భాస్కర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సాలూర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంధర్నా రవి, బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, ఖాజాపూర్ అశోక్, బొర్రా గంగయ్య, ఛిద్రపు రాములు, ఛిద్రపు లస్మన్న తదితరులు పాల్గొన్నారు.

# నైన గుడి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ అడిషనల్ ఎస్పి దంపతులు



మల్హర్. ఫిబ్రవరి 24 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యుర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పివి నగర్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నైన గుడి మహా రామలింగేశ్వర స్వామి వారిని మంగళవారం రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పనాకంటి రమాకాంత్ రావు– వారి సతీమణి గీత శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, ఉపసర్పంచ్ లకావత్ సవేందర్, వార్డ్ సభ్యులు శషివర్ధన్, గద్దం లచ్చయ్య, కుంభం బాపురెడ్డి, కటకం శ్రీనివాస్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అల్లీపూర్ గ్రామంలో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్




రాయికల్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ) : సోమవారం రాత్రి ఈదురుగాళ్లతో కురిసిన వర్షానికి రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మొక్కజొన్న పంట నేల కొరికింది. మామిడి పూత పిందెలు నేలపై రాలిపోయి రైతుకు తీవ్ర నష్టంవాటిల్లిందని అల్లీపూర్ మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలే చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ అధికారులచే పంట నష్టాన్ని సర్వే చేయించి రైతులకు పంట నష్టపరిహారం తొందరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లైనిచో రైతుల పక్షాన ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పగడ్బంది నిషేధాజ్ఞలు




నడిగూడెం, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : నేటి నుండి మార్చి18 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నజావుగా, సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మండలంలో రెండు ఇంటర్ మీడియెట్ పరీక్ష కేంద్రాల వద్ద ఈనెల 25 నుండి మార్చి18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్న వేళల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చీలపల్లి లో 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొనడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా తమ తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పందరి, డీఈవో గా రాజు ఎం ఈ ఓ గా వెంకటేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సంతోష కుమార్ . శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

### సర్పంచ్ ఒగ్గు రవి



పెన్ పహాడ్, ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర) : ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పై డిస్టిక్ కో ఆర్డినేటర్ ఉయ్యాల శివ, మండల అసోసియేట్ యాదగిరి పాల్గొని మాట్లాడుతూ సైబర్ మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

బ్యాంకుల ద్వారా లభించే జన సురక్ష, పీఎం విశ్వకర్మ యోజన, ముద్ర, పీఎంఈజీపీ , పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవన విధానంలో పొదుపు అనేది ఎంతో ముఖ్యమైందని పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెబోయిన జాను, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,వార్డ్ మెంబర్స్ నిమ్మల బోయిన సౌజన్య మల్లేష్, ఎడవెల్లి సతీష్, సన్నాయిల సైదులు, వీరయ్య, ఒగ్గు విక్రమ్ , గ్రామపంచాయతీ సిబ్బంది శ్రవణ్, సైదులు, మట్టయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక కులస్తులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య నాయీ



మల్హర్, ఫిబ్రవరి 24 విజన్ ఆంధ్ర :నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో 5రోజుల క్రితం రజక కులస్తులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఇంచార్జి విజయగిరి సమ్మయ్య నాయీ డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఐదు రోజుల క్రితం రజక కులస్తులు అయిన గణేష్ చంద్రకళ, మౌనికపై అదే గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి రెడ్డి వర్గం అంత రాయలేని భాషతో బూతులు తిడుతూ దురంకారంతో అతికిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేయడమే కాకుండా రెండు నెలల పసి బిడ్డను కాళ్లతో తన్ని అత్యంత పాశవికంగ చంపారని ఇది రెడ్ల అహంకార పూరితమైన సంఘటన అని అన్నారు. బడుగు బలహీన వర్గాల పై ఇంకా ఎన్ని సంవత్సరాలు ఇలా దాడులకు పూనుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంక ఎన్నాళ్ళు బిసి ఎస్సీ, ఎస్టీ లపై దాడులు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య, తీన్మార్ మల్లన్న, విశారదన్ మహారాజ్, బీసీ సంఘశీ నాయకులు అందరూ బాధిత కుటుంబానికి అండగా ఉన్నారని తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో రజక కులస్తులందరూ ఏకథాటిగా ఉండి రెడ్డి వర్గానికి బుద్ధి చెప్పవలసిందిగా పిలుపునిచ్చారు. బీసీలపై అగ్రకులస్తులు దాడులు పెరుగుతున్నాయని ప్రభుత్వం బీసీలకు అట్రాసిటీ చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కుమ్మెర జాతరలో కుల రక్కసికి బలి అయినా రెండు నెలలు చిన్నారికి న్యాయం జరగాలి

### చాకలి ఐలమ్మ యువజన సంఘం

అలంపూర్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో కులరక్కసికి బలైన రెండు నెలల చిన్నారి కుమ్మెర జాతర లో నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఘోరమైన సంఘటనను వ్యతిరేకిస్తూ మద్దతుగా కుల సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు అదేవిధంగా అఖిలపక్ష కమిటీ వారు పాల్గొని నిరసన తెలపడం జరిగింది. ఈ నిరసన లో భాగంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ,మానవత్వాన్ని బతికిద్దాం మతాన్ని చంపేద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్దామని చెప్పడం జరిగింది.

అలాగే కొందరు నాయకులు అంటరానితనంతో కొన్ని కులాలని గుడికి దూరం చేసిన ఈ అగ్రకుల పెత్తందారుల వ్యవస్థ నాయకులు మిగతా కులాలను కూడా గుడికి దూరంగా చేసేకుట్రలో భాగంగా పనిచేస్తున్నారని, అలాంటివారిని ఈ భారత రాజ్యాంగ వ్యవస్థలో కచ్చితంగా అడ్డుకోవాల్సిందే అని చెప్పడం జరిగింది. ఈ చిన్నారి హత్యలు భాగస్తులైనటువంటి ప్రతి ఒక్కరిని చట్టపరంగా కఠిన శిక్ష విధించేదాకా ఈ పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు, నాగర్ దొడ్డి వెంకట రాములు, రెడ్ క్రాస్ తహీర్, రంగు మద్దిలేటి, బిఆర్ఎస్. తుపత్రాల వీరేష్, బిఎస్పీ రాజారత్నం, కురువ పల్లయ్య, చాకలి ఐలమ్మ యువజన సంఘం నాయకులు డాన్స్ మాస్టర్ వీరేశు, రామాంజనేయులు, పులికల్ నర్సిములు, హోటల్ అంజి, తిమ్మప్ప వెల్డింగ్, వీరేష్ , ఈనాడు వీరేష్, ఉద్యోగ సంఘ నాయకులు లోకరాజు , అశోక్ చాకలి, ఇతరులు పాల్గొన్నారు

## బోల్సా లో ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన మొక్కజోన్న రైతులు

తానూర్, ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర): మండలంలోని బోల్సా లో రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను ఎమ్మెల్యే పవార్ పటేల్ పరిశీలించారు, ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందించారు, భారీ వర్షాలకు మొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, చేతికి వచ్చిన పంట నీటిపాలు కావడంతో రైతులు ఆవేదన చెందారు, క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి, తమకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేకి విన్నవించారు.



## బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష...

బోధన్, ఫిబ్రవరి24 (విజన్ ఆంధ్ర) : బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిస్తున్న పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన షేక్ షబ్బీర్ పై కేసు నమోదు చేసి స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ఎదుట మంగళవారం హాజరు పరచడం జరిగిందని పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. దీంతో విచారణ చేపట్టిన న్యాయమూర్తి షేక్ షబ్బీర్ కు ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రమాదాలకు గురి కావొద్దని, తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష గదులలో ఉన్నటువంటి సమస్యలపై దేవరకొండ ఆర్డిఓకి వినతి పత్రం

దేవరకొండ: 24 ఫిబ్రవరి 2026 : విజన్ ఆంధ్ర న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థులు రాయగ పరీక్ష తరగతి గదులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దేవరకొండ ఆర్డిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షల దృశ్యా దేవరకొండ నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు పరీక్ష రాసే గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్స్, మంచినీటి వసతి లేక పరీక్ష గదులలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతూ పరీక్షలు రాస్తున్న పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. కావున దేవరకొండ నియోజకవర్గం లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న పరీక్ష గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ మరియు మంచినీటి వసతి కల్పించవలసిందిగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ శివరామరాజు, యలమల హేమసుందర్ రాకేష్, సాయి , శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న వీర శైవ లింగాయత్ మహాసభలు



ముధోల్: 24ఫిబ్రవరి:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా మండల కేంద్రమైన ముధోల్ లోని బస్వ గార్డెన్ లో ఈనెల 26 న జరిగే వీరశైవ లింగాయత్ మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా వీరశైవ లింగయత్ అధ్యక్షులు బి. శంకర్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ వీరశైవ లింగాయత్ మహా సభలకు ముఖ్య అతిథిగా డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరం సంఘటితంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో సత్పురుషులు రానున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కుల,మత, వేద వర్గాలు లేకుండా ఒక మంచి సమాజ నిర్మాణం కోసం చేస్తున్నట్టు తెలిపారు. 12వ శతాబ్దంలో సద్గురు మహాత్మ బసవేశ్వరులు కూడా ఈ మార్గాన్ని చూపించారు. దీంతో అందరు కలిసి స్వామీజీ మార్గంలో నడుస్తూ ఒక అద్భుతమైన సమాజాన్ని నిర్మించుకునే అందుకే ఈ సభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్ పటేల్, ఉపాధ్యక్షులు పుట్నాల సాయినాథ్, జిల్లా ప్రధాన అధ్యక్షులు గణేష్ పటేల్, జిల్లా యువజన అధ్యక్షులు, కోశాధికారి గంగాధర్ పటేల్ (సుంకులి), జిల్లా కమిటీ సభ్యులు హనుమంతరావు పటేల్, గోవర్ధన్ పటేల్, రామ్ పటేల్, సోమనాథ్ పటేల్, శంకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై ఈవో కు వినతి పత్రం

విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 24 ( బాసర ప్రతినిధి) నిర్మల్ జిల్లా :- బాసర ఆరవ వార్డులో గత నాలుగు నెలలుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగలక్ష్మి అశోక్ నేతృత్వంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. డ్రైనేజీలో పడిపోయిన పైప్‌లైన్‌ను మార్చి, నల్లాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి కోసం వేరే కాలనీలకు వెళ్లాల్సి వస్తోందని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాలనీవాసులు బి రేవతి కవిత పుష్పలత జ్యోతి రేష్మ తదితర మహిళలు ఉన్నారు.



## ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై రాజకీయ కక్షసాధింపు చర్యలు ఆపాలి

**కేతావత్ బాబురామ్**



దేవరకొండ: 24 ఫిబ్రవరి :విజన్ ఆంధ్ర న్యూస్: వృత్తినే దైవంగా భావించి, అత్యంత నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తున్న ప్రభుత్వ అధికారులను రాజకీయ కారణాలతో వేధించడం అప్రజాస్వామికమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్టీఐ) జాతీయ అధ్యక్షుడు కే.బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు తీసుకున్న చట్ట విరుద్ధ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.?ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మారిన వెంటనే వ్యక్తిగత కక్షలతో నిజాయితీ గల అధికారులను టార్గెట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఎటువంటి ముందస్తు వారెంట్ లేకుండా, అసంపూర్ణ డాక్యుమెంటేషన్‌తో సునీల్ నాయక్ గారిని అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు చేసిన ప్రయత్నాన్ని పాట్నా సివిల్ కోర్టు తిరస్కరించడం న్యాయానికి లభించిన తొలి విజయమని ఆయన అభివర్ణించారు. చట్టాన్ని రక్షించాల్సిన వారే నిబంధనలు ఉల్లంఘించడంపై కోర్టు మొట్టికాయలు వేయడం పోలీసుల అత్యుత్సాహాన్ని ఎండగట్టిందన్నారు.?గోర్ బంజారా జాతి గర్వించదగ్గ బిడ్డ, నిప్పులాంటి నిజాయితీ గల సునీల్ నాయక్కి బంజారా సమాజం అంతా వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ధర్మం వైపు నిలబడే అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని, న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని, సునీల్ నాయక్ కి తమ సంస్థ (ఆర్టీఐ) మరియు గిరిజన సంక్షేమ సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బాబురామ్ నాయక్ వెల్లడించారు.

## నేటి నుండి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం





నడిగూడెం,ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): నడిగూడెం మండల కేంద్రంలో నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. మండల కేంద్రంలో ఉన్న కొల్లు లక్ష్మీనరసింహ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.అదేవిధంగా సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 296 మంది విద్యార్థినులు ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలకు హాజరవుతున్నట్లు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ డి.విజయ నాయక్ మరియు చింతలపాటి వాణి మంగళవారం రోజు తెలిపారు.పరీక్షలు సజావుగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారుపేర్కొన్నారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందు చేరుకోవాలని సూచించారు.హాల్‌టికెట్ మరియు అవసరమైన వస్తువులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలియజేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## బౌరంపేట్‌లో రెండునెలల శిశువు అనుమానాస్పద మృతి

### దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన – తల్లిని అదుపులోకి తీసుకుని విచారణ, వలస కార్మికుల జీవన పరిస్థితులపై చర్చ





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని బౌరంపేట్ ప్రాంతంలో రెండునెలల పసిబిడ్డ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం, మధ్యప్రదేశ్ రాష్ట్రం సాగర్ జిల్లాకు చెందిన రాజేంద్ర ఆదివాసీ (21) బౌరంపేట్‌లోని ఒక నిర్మాణ ప్రాంగణంలో కార్మికుడిగా పనిచేస్తూ, అక్కడే ఏర్పాటు చేసిన తాత్కాలిక గదిలో భార్య మమత అహిర్వార్ (20), రెండునెలల కుమారుడితో కలిసి నివసిస్తున్నాడు. మంగళవారం ఉదయం పనికి వెళ్లిన రాజేంద్ర, సుమారు ఉదయం 11 గంటల సమయంలో గదికి తిరిగి వచ్చాడు. గదిలో తన కుమారుడు స్పందించని పరిస్థితిలో కనిపించడంతో వెంటనే భార్యను అక్కడి నుంచి పక్కకు జరిపి శిశువును పరిశీలించాడు. బాలుడు కదలికలు లేకపోవడంతో వెంటనే 100 డయల్ ద్వారా దుండిగల్ పోలీసులకు సమాచారం అందించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రాథమికంగా అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి, శిశువు మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. తల్లి మమత అహిర్వార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కుటుంబంలో ఇటీవల నెలకొన్న కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

### సామాజిక కోణం

ఈ ఘటన బౌరంపేట్ ప్రాంతాన్ని కలచివేసింది. ముఖ్యంగా నిర్మాణ ప్రాంగణాల్లో పనిచేసే వలస కార్మికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడులు, నివాస సౌకర్యాల లోపం, మానసిక ఆరోగ్య సమస్యలపై మళ్లీ చర్చకు దారితీసింది. చిన్నారుల భద్రత, ప్రసవానంతర మానసిక ఆరోగ్యంపై అవగాహన, వలస కుటుంబాలకు సామాజిక మద్దతు వ్యవస్థలు బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తు చేస్తోంది.

పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

## టీబీ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి

–జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్.సుబ్బారావు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) :టీబీ రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్.వి.సుబ్బారావు సూచించారు. మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిభిరం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా చేయాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ టీబీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. క్షయ వ్యాధి పై ప్రతీ ఒక్కరికి . అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోగులకు ఉచితంగా.ముందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నివారించవచ్చునని అన్నారు. జిల్లాలో పూర్తిగా క్షయ నివారణ కేంద్రంగా గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండపనేని లక్ష్మయ్య, మండల వైద్యాధికారి డాక్టర్.శ్రావణ్ కుమార్, డాక్టర్.సన, ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాల కు ఎఫ్ పి ఓ ద్వారా రైతులకు ఆదాయం



పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రైతులకు రైతు సంఘాలకు ఎఫ్ పి ఓ ఏరువక శాస్త్రవేత్త డిఆర్ నిర్మల మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రైతులు సంగటితమై ఎఫ్ పి ఓ ఒక విధానపరమైన పంటలు వేసి మరియు క్రాప్ డైవర్సిఫికేషన్, ఐ వెల్ క్రాప్స్ వారే ఉత్పత్తి చేసి వారే మార్కెట్ చేసుకునే సదుపాయం ఉంటుందని దీనికి నాబార్డ్ వంటి సంస్థలు ఆర్థిక పరంగా చేయూత నిస్తాయని వివరించారు అలాగే వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పంటలలో పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ విధానం వలన రైతులు సంవత్సర కాలం మొత్తం లాభాలు పొందవచ్చని సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ,ఏ ఈ ఓ వినీత్, అఖిల్, సుభాష్, లివపామ్ స్టాఫ్ జ్ అరుణ్, ఉద్యాన విస్తరణ అధికారి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టింటి ఆడబిడ్డలకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేత



నిర్మల్ జిల్లా :-బాసరలో కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం బాసర మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ . మండల తాసిల్దార్ పవన్ చంద్ర . బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్. నూతన ఎన్నుకున్న సర్పంచులు . బిజెపి కార్యకర్తలు . నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులు బీసీలకు అన్యాయం

### ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు



పెన్ పహాడ్, ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు బడ్జెట్ కేటాయింపులలో అన్యాయం జరుగుతోందని ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు అన్నారు. మంగళవారం ఆయన ఒక్రపకటనలో మాట్లాడుతూ 2025–26 వార్షిక బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖకు ప్రభుత్వం ?11,405 కోట్లు కేటాయించింది. బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించడం లేదని ఆరోపిస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఏటా ?20,000 కోట్లు కేటాయించాల్సి ఉండగా, తక్కువ నిధులు ఇవ్వడం అన్యాయమని యునైటెడ్ ఫులే ఫ్రంట్ వంటి సంస్థలు విమర్శిస్తున్నాయి అని పేర్కొన్నారు. ఈనెల 26 నుంచి ప్రారంభమవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో బీసీలకు రూ. 50వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా బీసీలకు కేవలం రూ. 9,200 కోట్లు (2024--25), రూ. 11,405 కోట్లు (2025--26) మాత్రమే కేటాయింపులు జరిగాయని తెలిపారు. ప్రతి సంవత్సరం రూ. 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చినా, వాస్తవ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. 2023లో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీల కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం సుమారు రూ. 20 వేల కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు ఆ హామీలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.50 వేల కోట్లు కేటాయించి, బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని, దానికి తగిన బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు స్ట్రెస్సుకు గురికావద్దు



జనగామ (ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): కేజీబీవీ రఘునాథపల్లి పాఠశాల బాలికల కోసం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేర్-అవుట్, రోల్ మోడల్ ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైకాలజిస్ట్ డా. లిఖిత హాజరై 10వ తరగతి విద్యార్థినులకు కెరీర్ పై సూచనలు చేశారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పరీక్షల ఒత్తిడి, భయం వంటి సమస్యలను ఎలా అధిగమించాలో వివరించారు. కేజీబీవీ విద్యార్థినులు తాము రూపొందించిన ఏఐ,ఎం ఎల్ ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ, భవిష్యత్ వృత్తి జీవితంలో డిజిటల్ లెర్నింగ్ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గట్టు రమేష్,స్టెమ్ ఇన్‌స్ట్రక్టర్లు స్వాతి, లింగయ్య, సంబంధిత ఎస్ఓ హేమలత మేడమ్ మరియు కేజీబీవీ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిఏ బకాయిలు క్లియర్ చేయాల్సిందే

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

అందోల్ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ఐబిలో టీఎన్జీవో అల్లాదుర్గం యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐబి కార్యాలయంలో జిల్లా నాయకుల సమక్షంలో టిఎన్జీవో అల్లాదుర్గం యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, శంకరంపేట్, రేగోడు మండలాలకు చెందిన టీఎన్జీవో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.ఈసందర్భంగా టీఎన్జీవో మెదక్ టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ మాట్లాడుతూ...ప్రభుత్వాల సైతం ఉద్యోగుల హక్కుల పట్ల బాధ్యతయుతంగా సానుకూలంగా ఉండాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కంటి తుడుపు చర్యలు చేపట్టి బకాయిలను మరింత పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మెదక్ జిల్లాను భౌగోళిక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడంతో నిరుద్యోగులకే కాకుండా ఉద్యోగులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మెదక్ జిల్లా మొత్తాన్ని చార్మినార్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. అందుకు మండల స్థాయిలో టీఎన్జీవో యూనియన్లు సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగికి వ్యక్తిగత లాభాలతో పనిలేదని, ఉద్యోగి హక్కులకు భంగం కలగకుండా ఉంటే ప్రజలకు మరింత సేవ చేయగలుగుతాడని అన్నారు.గత ప్రభుత్వం ఉద్యోగుల వ్యవస్థలను అస్తవ్యస్తము చేసిన కారణంగానే ఉద్యోగులు తగిన బుద్ధి చెప్పారని ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగ వ్యవస్థల హక్కులకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే టీఎన్జీవోస్ తగిన విధంగా ప్రవర్తిస్తుందని, అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు.జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగులకు ఒక కోటి 20 లక్షల ప్రమాద బీమాను అందించే విధంగా చర్యలు తీసుకోవడం, ఉద్యోగులు ప్రభుత్వం సంయుక్తంగా నిధుల సమీకరణతో ఉద్యోగికి కార్పొరేట్ వైద్యం అందించేందుకుగాను హెల్త్ కార్డ్స్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు కచ్చితంగా విడుదల చేసే విధంగా విధి విధానాలు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం ప్రెసిడెంట్ గోపాల్, పంచాయతీ సెక్రటరీ ఫోరం అధ్యక్షులు సంతోష్, అల్లాదుర్గం యూనిట్ ప్రెసిడెంట్ ధర్మచందర్, ట్రెజరర్ వినీత్, వైస్ ప్రెసిడెంట్లు లింగప్ప, చంద్రకాంత్, జాయింట్ సెక్రెటరీ సునీల్, టీఎన్జీవో ఉద్యోగులు మహేందర్ రెడ్డి, అంజయ్య, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



కడప, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం అధునాతనంగా ప్రచురించిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్లను జిల్లాలోని అన్ని శాఖలకు పంపిణీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ డా. నిధి మీనా, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీవి పిడి రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడి రాజా రత్నం, స్టెప్ సీఈవో నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డీఐ పిఆర్వో పద్మజ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెలాఖరుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ గడువు

### -జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): రైతులకు విశిష్ట గుర్తింపు కార్డును జారీ చేసే ఫార్మర్ రిజిస్ట్రీ గడువు ఈనెల ఆఖరి తేదీతో ముగుస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల నమోదుకు ఆధార్ మాదిరిగానే దేశంలోని ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించి కార్డును జారీ చేస్తుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వాము అమలు చేసే వ్యవసాయ పథకాల లబ్ధి పొందుటకు ఈ ఫామ్ రిజిస్ట్రీ కార్డ్ ఉపయోగపడుతుందని, ప్రధానంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (రబీఖరీఫ్ ) పథకానికి ఇది తప్పనిసరి అని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం రైతుల సంఖ్య 1,96,360 ఉండగా ఇప్పటివరకు 1,23,153 మంది ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఇంకా 73,207 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవలసి ఉన్నదని, ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కొరకు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉచితంగా రైతు వేదికల్లో, గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉండి నమోదు చేస్తారని, రూ.15 రుసుము చెల్లించి రైతులు సొంతంగా మీ సేవ కేంద్రాల్లో నమోదు చేయించుకోవచ్చు కూడా పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కొరకు రైతు ఆధార్ కార్డు నెంబర్, భూమి పాసుబుక్,ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నెంబర్ తో ఏఈఓలు లేదా మీసేవ కేంద్రాల్లో సంప్రదించాలని ఆమె వివరించారు.

# శ్రీ సంత్ సేవాలాల్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శప్రాయం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర): బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శప్రాయమని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ బంజారా సమాజానికి మార్గదర్శిగా నిలిచిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. బంజారా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే కాకుండా వారి అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తన జీవితమంతా బంజారాల అభ్యున్నతికే అంకితం చేసిన సంతు సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 1739లో ఒక చిన్న మారుమూల తండాలో జన్మించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాలలో చైతన్యం కల్పించేందుకు విశేష కృషి చేశారని అన్నారు. నియోజకవర్గం కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణం వేగంగా నిర్మాణం అవుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని 27తండా గ్రామ పంచాయితీలలో భవనాలు లేని తండాలకు వెంటనే గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేస్తానని అన్నారు. 27తండా గ్రామ పంచాయతీలకు 15రోజులలో 5లక్షల నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, సేవాలాల్ గురు బీ రమేష్ మహారాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, మున్సిపల్ కౌన్సలర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, 27 తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

### సొమ్ము దుర్వినియోగం చేయొద్దు

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

పెద్ద శంకరంపేట: విజన్ ఆంధ్ర: ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యంతో నగదు రహిత ఆరోగ్య కార్డులు జారీచేయాలని, రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఒక కోటి 20 లక్షల రూపాయల బీమా అందజేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం అల్లాదుర్గం అతిథి గృహ ఆవరణలో యూనిట్ అధ్యక్షులు ధర్మచందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సాధారణ మరణానికి 60 ఏళ్ల వయసు వరకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఉద్యోగికి అందజేయడం వారి సంక్షేమాన్ని కోరుకుంటుందన్నారు, అదే క్రమంలో ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యం తో పాటు ప్రభుత్వ భాగస్వామ్యం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల ఐకాస అధ్యక్షులు చైర్మన్ కన్వీనర్లుగా మిగతా ఐఏఎస్ ఉన్నతాధికారులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు సభ్యులుగా ట్రస్ట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏలు విడుదల చేసి ఫిట్మెంట్ ప్రకటించాలన్నారు. జిల్లాలోని విద్యార్థుల విద్యాభ్యాసనకు, నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నంలో సఫలీకృతం కొరకు,



ఉద్యోగుల ప్రయోజనాలతో పాటు ప్రజల ఆకాంక్షలకనుగుణంగా జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చడానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. జోన్ మార్పు కోసం తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అనంతరం అల్లాదుర్గ్ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను జిల్లా కార్యదర్శి మీనికి రాజ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి మరియు వెటర్నరీ ఫోరమ్ అధ్యక్షులు గోపాల్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు కాయితి సంతోష్, కోశాధికారి లింగప్ప, యూనిట్ సహాధ్యక్షులు అంజయ్య, కోశాధికారి వినీత్, ఉపా అధ్యక్షుడు సందీప్, లింగప్పా, చంద్రకాంత్ ,జాయింట్ సెక్రటరీ సోనేశ్వర్ , జనార్దన్ , పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి ,మేజర్ చక్రధర్, చంద్రశేఖర్, వినోద్, సిద్దు, నవీన్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పీఏబీసీ నుండే భూముల కొనుగోలు

### -తుమ్మ జగన్మోహన్ రెడ్డి

### -ప్రెస్టన్ భూములపై వాస్తవాలను వక్రీకరించొద్దని సూచన

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): పిఏబీసీ సంస్థ నుండే తాము ప్రెస్టన్ భూములను కొనుగోలు చేశామని,ఇవి సక్రమ మేనని సౌత్ మారియా పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జనగామలో వైస్సార్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు వివరాలను వెల్లడించారు. కొందరు తమ భూముల కొనుగోలుపై వాస్తవాలను వక్రీకరిస్తున్నారని, ఇది సరైన కాదని ఆయన అన్నారు. నిరాధారమైన మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. 1903లో రూథర్ ఫోర్డ్, ఉంద్రుపుర అనే ఇద్దరు ఫార్నర్స్ ఈ భూములను కొనుగోలు చేశారని. 1912లో ఉంద్రు పుర చనిపోయాడని, ఆ తర్వాత 1972లో అప్పటి ప్రధాని ఇందిర గాంధీ ఫెమ యాక్టర్ ను తీసుకువచ్చి ఎక్కువ మొత్తంలో భూములు ఉన్న వారి నుండి భూములను తీసుకునే ప్రయత్నం చేయగ సదరు యజమానులు పీఏ బీసీ సంస్థను ఏర్పాటు చేసి ఆ భూములను పరిరక్షించుకున్నారని చెప్పారు. ఆ తర్వాత మద్రాస్ హైకోర్టులో కేసు దాఖలు చేయగా అది సుప్రీంకోర్టుకు విచారణ వెళ్లి సుప్రీంకోర్టులో



1973లో పిఏబిసికి అనుకూల తీర్పు వచ్చిందన్నారు. దీన్ని సవాలు చేస్తూ జయరాజ్ అనే వ్యక్తి కోర్టుకు మద్రాస్ కోర్ట్ కు వెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. మొత్తం 61.31ఎకరాలున్న ఈ భూమిలో రావెల పోచయ్య, పసుల పోచయ్య, పెంచలయ్య అనే ముగ్గురు వ్యక్తులు టెనెంట్ యాక్ట్ కింద సుప్రీంకోర్టును ఆశ్రయించి ఇందులో 22.20 ఎకరాల భూమిని పొందారని ఆయన తెలిపారు. అలాగే బస్టాండ్ కోసం 4 ఎకరాలు, సొసైటీకి 6 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 27.20 ఎకరాల భూమిని పీఏబీసీ సంస్థకు కేటాయించిందన్నారు. ఆ తర్వాత సివిల్ 124/9 కంటెంట్ ఆఫ్ ది కోర్టు కింద ట్రస్ట్ ని రద్దు చేయడం జరిగింది అన్నారు. అప్పటినుండి పీఏబీసీకే పూర్తి అధికారాలు ఈ భూమిపై వచ్చాయన్నారు. ఇందుకు సంబంధించి 2024లో పీఏబీసీకి సంబంధించి 9 మంది సభ్యులతో కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని కూడా ఉత్తర్వులు జారీ చేసిందని స్పష్టం చేశారు. అయితే, బోర్డు ఏర్పాటు జరగాల్సి ఉందని కూడా చెప్పారు. ప్రవీణ్, జేమ్స్,రాజ్ కుమార్ తదితరులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రెస్టన్ భూములను ఆక్రమిస్తున్నారని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. తాము పీఏబిసి సంస్థ నుండి భూములు కొనుగోలు చేశామే తప్ప ఎక్కడ ఆక్రమించలేదని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసేవారు ఆధారాలు ఉంటే చూపాలని, వాస్తవాలను వక్రీకరించకూడదని ఆయన హితవు పలికారు. తాము కొనుగోలు చేసిన భూములపై చట్టపరంగానే ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా తమపై చేస్తున్నతప్పుడు ప్రచారాన్ని విరమించుకోవాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో భూమి కొనుగోలు దారులు సంజీవరెడ్డి,జీడికంటి రత్నాకర్, కొండూరి రాములు, బత్తిని బిక్షపతి, మాటూరి రాజు, సుధీర్, గుగ్గిళ్ళ రామయ్య, పానుగంటి దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అంశాల పట్ల

# విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు ఇతరులను చైతన్యవంతం చేయాలి

## నిజామాబాద్ పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్ ఫిబ్రవరి24:(విజన్ ఆంధ్ర )రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా, నిజామాబాదు నగర పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక విజయ హై స్కూల్ నందు ఈ రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, హాజరై రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి సాయి చైతన్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే, ఒక కుటుంబం రోడ్డు పాలవడమని ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే, అవగాహన ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు అంబాసిడర్స్ గా ఉండి తల్లిదండ్రులను చుట్టుపక్కల ఉన్న ప్రజలను పెద్దవారిని నిరక్షరాశులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. పిల్లలు వాహనాలు నడపకూడదని తెలిపారు. తల్లిదండ్రులు, పెద్దలు, హెల్మెట్ ఉపయోగించేలా వారికి తెలియపరచాలన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ.సీ.పి మస్తాన్ అలీ, ట్రాఫిక్ పీ.స్, ఎస్. హెచ్.ఓ పి .ప్రసాద్ . ఐరాడ్ మేనేజర్ శ్రీ వర్షా నిహాంత్, విజయ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాదేవి, సుజాత, వసంత మొదలగు ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు

# ఈదమ్మ గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ) : ఆలయాల నిర్మాణంలో తమ వంతు అండగా నిలుస్తానని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో వడ్డెర కులస్తులు నిర్మిస్తున్న ఈదమ్మ గుడి నిర్మాణానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి రూ. 50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈదమ్మ దయతో ప్రజలంతా సుఖ,శాంతులతో మెలగానికి ఆకాంక్షించారు. ఈదమ్మ గుడి నిర్మాణంలో తాము భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణానికి తమ వంతుగా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం వడ్డెర కులస్తులు బూడిద రాంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం, ఫౌండేషన్ సభ్యులు రమేష్, కుమార్, చిన్న, జగన్, రవి, రాజు, రఘుపతి, సురేందర్, అబ్బయ్య, రాజు, వడ్డెర కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# జోగిపేట మున్సిపాలిటీలో వార్డు సమస్యల పరిష్కారానికి చైర్మెన్ హామీ

## లిఇంటింటికి తిరిగిన చైర్మెన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ సత్యనారాయణ (చిట్టీ బాబు )



అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర ): జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మంగళవారం నాడు వార్డు కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి ఆధ్వర్యములో ఇంటింటికి తిరుగుతూ వార్డులోనీ పారిశుధ్య సమస్య,విధి దీపాల,కరెంట్ స్తంభాల సమస్యను వార్డుకు వచ్చిన చైర్మెన్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యకు పరిష్కారం చెయ్యాలి అని మున్సిపల్ అధికారులకు ఆదేశించడం జరిగింది. చైర్మెన్ యస్ కృష్ణారెడ్డి 12వ వార్డులో ఇంటింటికి కలియ తిరుగుతూ వార్డు ప్రజలు చెప్పే సమస్యలను సవివరముగా వింటూ ఆయన వెంట వచ్చిన మున్సిపల్ అధికారులకు తెలియచేసి పరిష్కారం దిశగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. 19 వ వార్డులో కొత్తగా సింగిల్ ఫేస్ బోరు మోటారు బిగించి నీటి ఏద్దడి నివారణకు వెంటనే పరిష్కారం చేశారు. వార్డులో ముఖ్యమైన సమస్య అయిన దాకూరి రోడ్ నుండి రాజరాజేశ్వర మందిరము వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్,అలాగే వార్డులోని ముఖ్య సమస్యగా ఉన్న కందకం పైన సీసీ రోడ్ కావాలి అని అడగగా మంత్రిగారి కృషితో త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం దిశగా వెళ్తాము అని అన్నారు వార్డులోనీ ఇండ్లు లేని నిరుపేద కుటుంబలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదర్శ వంతమైన వార్డుగా తీర్చిదిద్దుతం అని వార్డు చైర్మెన్ కృష్ణారెడ్డి కౌన్సిలర్ కోరబోయిన సరస్వతికి హామీ ఇచ్చారు. వార్డు పర్యటనలో భాగంగా మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్,అల్లే మంజుల శ్రీకాంత్,పట్లోల్ల ప్రవీణ్,నాగరాజ్ (నాని) నాయకులు ఉల్వల శ్రీనివాస్,పెద్దబోయిన శేఖర్,కొత్త శ్రీనివాస్,కొత్త శ్రీశైలం,గోవర్ధన్ గౌడ్, సారా యాదగిరి,రంగంపేట్ రాజు,జావేద్,లక్ష్మణ్ గౌడ్, సురేష గౌడ్,అయ్యప కిరణ్, ఆంజనేయులు సెట్,సుభాష్,దుర్గేశ్,మల్లేశం, భీమ్ రాజ్, కడల మల్లేశం, సయ్య కార్తీక్,అల్లే రాకేష్ మున్సిపల్ అధికారులు నాగులపల్లి అంజయ్య, మహేందర్,వర్షిణి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టింటి ఆడబిడ్డలకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేత



నిర్మల్ జిల్లా :-బాసరలో కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం బాసర మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ . మండల తాసిల్దార్ పవన్ చంద్ర . బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్. నూతన ఎన్నుకున్న సర్పంచులు . బిజెపి కార్యకర్తలు . నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధర్మపురి సంజయ్ కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి కేటాయించాలి

## టీపీసీసీ చీఫ్ కు మున్నూరు కాపు కులస్తుల వినతి. గాంధీభవన్ కు భారీగా తరలిన మున్నూరు కాపు ప్రతినిధులు



నిజామాబాద్ ఫిబ్రవరి 23 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు , మాజీ నగర తొలి మేయర్ ధర్మపురి సంజయ్ కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి కేటాయించాలని మున్నూరు కాపు కులానికి చెందిన ప్రతినిధులు కోరారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ కు తరలి వెళ్లారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో గాంధీభవన్ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావుకు వినతి పత్రం అందజేశారు. మహేష్ కుమార్ గౌడ్ కు తమ ఆవేదనతో కూడిన వినతి పత్రాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా లో సుమారు 4,50,000. మంది మున్నూరు కాపు ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. గత 12 సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా లో మాకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని వినతి పత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా ప్రతినిధులు వెల్లడించారు.. పార్టీలకతీతంగా మున్నూరు కాపు సోదరులందరం, సోదరిమనులందరు ఏకమై మేము మీకు విన్నవించుకున్నది ఏమనగా మా జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ కి మీరు ఏదైనా గౌరవప్రదమైన పదవి ఇచ్చి మున్నూరు కాపుల అభ్యున్నతి కి నాంది పలకాలని మా మనవి అని వారు అన్నారు. సంజయ్ గతంలో మేయర్ గా పని చేశారని ,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా నిజామాబాద్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా పనిచేశారని స్పష్టం చేశారు..గతంలో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు ఇచ్చిన ప్రాతినిధ్యాన్ని ఎన్నటికీ మర్చిపోమని మున్నూరు కాపు సోదరసోదరిమనులం అందరశీ ఏకగ్రీవంగా కోరుకుంటున్నామన్నారు. మున్నూరు కాపు సోదరులు అందరం కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడతామని, మా అందరికీ నాయకత్వం వహిస్తున్న మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి అప్పగించి మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. నిజామాబాద్ జిల్లా నుండి గాంధీభవన్ కు తరలి వెళ్లిన వారిలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

# రైతులు అందరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**- మండల రైతు సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు**



అనంతగిరి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు అందరు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల రైతు సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలో మండల రైతు సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు మాట్లాడుతూ... సంక్షేమ పథకాల లబ్ధికోసం డిజిటల్ కార్డు తప్పనిసరి అన్నారు భవిష్యత్ లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన అన్నారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పీఎం కిసాన్ యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకాలతోపాటు ఇతర వ్యవసాయ అనుబంధ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనేది రైతులకు ప్రత్యేక నెంబర్ తో కూడిన డిజిటల్ గుర్తింపు కార్డు లాంటిదనిఅన్నారు.రైతులు ఆధార్ కార్డు జీరాక్స్ పట్టాదారు పాసుబుక్ జీరాక్స్ ఆధార్ కార్డు నెంబర్ తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని సంబంధిత రైతు వేదికల వద్ద ఉ ఒడే వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద లేదా మీ సేవా కేంద్రాల దగ్గర కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయని ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతు సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు కోరారు.



# వాయిలసింగవరం గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం

అనంతగిరి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, ఏఈ సీతరామయ్య, గ్రామ లైన్మెన్ పాటి శ్రీనివాసరావు, అసిస్టెంట్ లైన్మెన్ సతీష్ రెడ్డి, గ్రామంలో గల్లి గల్లి తిరుగుతూ డ్యామేజీ అయిన స్తంభాలు డ్యామేజీ వైరింగ్, నూతనంగా కావల్సిన విద్యుత్ స్తంభాలు ఎన్ని అవసరమో వాటిని గుర్తించారు. అవసరమైన వాటిని మరమ్మతొచ్చేస్తామని అన్నారు. కావలసిన విద్యుత్ కావాల్సిన విద్యుత్ స్తంభాన్ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, వార్డు మెంబర్లు గ్రామస్తులు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల శిక్షణ తరగతులు ప్రారంభం



వెంకటాపురం ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : గ్రామపంచాయతీ పరిపాలన ,స్థానిక సంస్థల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ ,పాలన పారదర్శకత ,గ్రామసభల నిర్వహణ ,శానిటేషన్ ,ప్రభుత్వ పథకాలు అమలు వంటి వివిధ అంశాలపై ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని 18 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు సమగ్ర శిక్షణ కార్యక్రమం మండల పరిధిలోని పాత్రాపురం పంచాయతీ రైతు వేదిక నందు ఎంపిడిఓ జుమ్మీ లాల్ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఐదు రోజుల పాటు జరుగుతాయి అని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలకు పౌష్టిక ఆహారం అందించాలి

**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మట్ట వెంకటయ్య గౌడ్.**

వెల్దండ ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర). మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ సందర్శించి విద్యార్థినులతో కలసి భోజనం చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సెలబస్, ప్రత్యేక శిక్షణ, తరగతుల నిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన కల్పించాలన్నారు,మధ్యాహ్న భోజనం, స్నాక్స్, తదితర విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. వంద శాతం ఫలితాలు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల బోధన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీవీబీ ప్రిన్సిపాల్ స్రవంతి, కార్యదర్శి గిరి, ముదిగొండ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**-ఆదివాసీ నాయకురాలి పై అక్రమ కేసును ఉపేక్షించం ఉద్యమిస్తాం..**

**-మర్సకోల సరస్వతీ**



ఆసిఫాబాద్,ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం అసిఫాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మర్సకోల సరస్వతీ మాట్లాడుతూ స్పష్టమైన ప్రజల తీర్పు ఉన్న క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు జరగకుండా అధికార పార్టీ మంత్రి దీ=హా నాయకులు బాల్క.సుమన్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పై తప్పుడు కేసులు పెట్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయుటకు ప్రయత్నించిన వారిని నిలువరించి కౌన్సిలర్ అభ్యర్థులను కార్యాలయానికి తీసుకెళ్తున్న కోవ లక్ష్మీ పై రామకృష్ణపూర్ పోలీసులు అక్రమంగా కేసు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాం,మా ఆదివాసీ బిడ్డపై పెట్టిన కేసును ఎత్తివేయకుంటే ప్రభుత్వం పై ఉద్యమిస్తామని హెచ్చరించారు క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో దీ=హా మరియు మిత్రపక్షానికి 14 స్థానాలతో ప్రజలు ఇచ్చిన తీర్పును రేవంత్ రెడ్డి ప్రభుత్వం శిరసావహించి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు చిలువేరు.వెంకన్న, కుర్సుంగే.బాలకృష్ణ,సాయి శ్రావణ్, సాలం,బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు జబరి.రవీందర్,టౌన్ అధ్యక్షులు హైమద్, గుండి ఉప సర్పంచ్ సంతోష్, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హిర్వే.సందీప్,మాజీ సర్పంచ్ బండే.తుకారాం, బానోత్. బలరామ్ నాయక్, బూసి.భీమేష్,మాజీ ఎంపీటీసీలు హిర్వే.ప్రవీణ్, సత్రవేణి.మల్లేష్,బి.ఆర్.ఎస్. నాయకులు నారా ఆశన్న,రవీందర్,పొన్నాల. నారాయణ,నిసార్, సమాద్, అన్సర్, జబరి. రాజు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ 2025-26: జూడోలో ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారుల ఘన విజయం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) సీఎం కప్ 2025–26 జూడోలో జిల్లా క్రీడాకారుల ఘనవిజయం జిల్లాకు గర్వకారణమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'సీఎం కప్ 2025–26' రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన పతకాలు సాధించిన విజేతలను ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'సీఎం కప్ 2025–26' రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా జూడో క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వివిధ విభాగాల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించి జిల్లా గర్వించేలా చేశారు.

ఈ పోటీల్లో జిల్లా నుండి మొత్తం ఆరుగురు క్రీడాకారులు బంగారు పతకాలు సాధించారు. వారిలో నాగిని ప్రియ (44 కేజీలు), సహస్ర (48 కేజీలు), అలేఖ్య (57 కేజీలు), లోకేష్ (55 కేజీలు), తరుణ్ (60 కేజీలు), హర్షవర్ధన్ (66 కేజీలు) ఉన్నారు.

అలాగే మనోజ్ (40 కేజీలు), మధు (౦66 కేజీలు) వెండి పతకాలు సాధించగా, అక్షిత (63 కేజీలు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, కోచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా మీడియా కన్వీనర్ గా అలుగొంటి శ్రీనివాస్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (విజన్ ఆంధ్ర) సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆదిలాబాగ్ జిల్లా మీడియా కన్వీనర్ గా అలుగొంటి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపైన ఉన్న నమ్మకంతో జిల్లా మీడియా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర కమిటి, నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల రవీందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని మరియు సహా చట్టం పరంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# అవినీతి నకలు: చీూజ పేరుతో పోలీసుల వసూళ్ల పర్వం!

## దేశసేవకు వెళ్లే అభ్యర్థుల నుంచే లంచాల డిమాండ్..

## ఉన్నతాధికారులు స్పందించాలని వేడుకోలు

హుజూర్ నగర్, ఫిబ్రవరి 25(విజన్ ఆంధ్ర ) : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (చీూజ) జారీ ప్రక్రియ వివాదాస్పదంగా మారింది. దేశసేవ చేయాలనే పట్టుదలతో సైన్యం మరియు ఇతర విభాగాల్లో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువకుల నుంచి కొందరు పోలీసులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఖర్చుల పేరిట వేధింపులు:

పోలీస్ వెరిఫికేషన్ క్లియర్ కావాలంటే 'ఖర్చుల' కోసం భారీగా చెల్లించాల్సిందేనని సిబ్బంది ఒత్తిడి తెస్తున్నట్లు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధపడే యువతను ఇలా ఆర్థికంగా వేధించడం దురదృష్టకరమని మేధావులు మండిపడుతున్నారు.

ప్రతిష్టకు భంగం:

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు శాఖలో ఇలాంటి అవినీతి చర్యలు వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. పారదర్శకంగా జరగాల్సిన వెరిఫికేషన్ ప్రక్రియ, లంచం ఇస్తేనే ముందుకు కదులుతుండటంతో నిరుద్యోగ యువత దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

అభ్యర్థుల డిమాండ్లు:

వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ చేసి పారదర్శకత పెంచాలి.

అవినీతిపై ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలి.

నిరుద్యోగులను వేధిస్తున్న బాధ్యులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

దేశ భవిష్యత్తును నిర్మించే యువత ఆశయాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని స్థానిక నిరుద్యోగ యువకులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల విలువలను ప్రతిబింబించే మీడియా సమాజానికి అవసరం

## - మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి

## - చేవెళ్లలో 'విజన్ ఆంధ్ర' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల,ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): ప్రజల విలువలను ప్రతిబింబిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలిచే మీడియా అవసరం ఎంతో ఉందని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్లలోని హనుమాన్ దేవాలయంలో గీతా వాహిని ఆధ్వర్యంలో 'విజన్ ఆంధ్ర' 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి శైలజఆగిరెడ్డి, గీతా వాహిని నిర్వాహకురాలు అర్థ స్వతంత్ర తో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజానికి ఉపయోగపడే సమాచారాన్ని అందించడం పత్రికల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిజనిర్ధారణతో వార్తలను ప్రజలకు చేరవేయడం ద్వారా విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. గ్రామీణ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు అభినందనీయమని కొనియాడారు. పత్రిక ప్రజల ఆలోచనలకు ప్రతిబింబంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మరింత సృజనాత్మక కథనాలు అందించాలని సూచించారు. క్యాలెండర్ రూపకల్పన ఆకర్షణీయంగా ఉండటం విశేషమని అభిప్రాయపడ్డారు. ప్రతి నెల సందేశాత్మక అంశాలను చేర్చడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా రూపొందించడం అభినందనీయమని తెలిపారు. యువతలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో మీడియా పాత్ర కీలకమని చెప్పారు. సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని నిర్వాహకులను అభినందించారు. పత్రిక అభివృద్ధికి సంపాదక వర్గం కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

## ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాలి
## సీఐ రాజగోపాల్



సంగెం ఫిబ్రవరి 24 విజన్ ఆంధ్ర రోడ్డు ప్రమాదాల నివారణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ రాజగోపాల్ తెలిపారు. యువత, విద్యార్థులు అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన అర్రైవ్ అలైవ్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో విద్యార్థులకు, యువతకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్వతగిరి సీఐ రాజగోపాల్ హాజరై విద్యార్థులను యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల యువత భవిష్యత్తు చిన్నభిన్నమవు తొంది. ప్రతి ఒక్కరూ రూల్స్ పాటిస్తూ.. కుటుంబ సభ్యులు ఇతరులు కూడా రూల్స్ పాటించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్మ ఫ్రెండ్స్ తో బయటికి వెళ్తున్న అని పలికిన కుమారుడు తిరిగి ఇంటికి రాకపోతే ఆ తల్లి ఎలా తల్లడిల్లి పోతుందో దాన్ని మాటల్లో వర్ణించలేము. సరదాల పేరుతో స్నేహితులతో బైకులపై తిరుగుతూ రోడ్లపై మితిమీరిన వేగంతో వాహనాన్ని నడుపుతూ నేటి యువత ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. దేశానికి ఊపిరిగా నిలవలసిన యువత నేడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులు జాగ్రత్త: కొందరు తల్లిదండ్రులు మైనర్లకు కూడా అత్యదునిక బైకులు కొనిస్తున్నారు. లైసెన్స్ లేకున్నా వేగంగా వెళుతూ వారు ప్రమాదాల బారిన పడడంతో పాటు ఇతరులను ప్రమాదంలోకి పెడుతున్నారు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని కాపాడుకుంటూనే, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా బాధ్యతగా, వ్యవరించాలని కేవలం థ్రిల్ కోసం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన...

బోధన్,ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ఇందూర్ ప్రాథమిక పాఠశాలలో పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తూ,రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని విద్యార్థులు వారి తల్లి తండ్రులకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఐ వినోద్, ఎస్ఐ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# గాదిగూడలో వడగళ్ల వానతో పంట నష్టం

## - పంట కోతకు వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం

గాదిగూడ,ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కురిషిన భారీ వర్షనికి లోకారి (కే),పౌనూర్,ఝరి, గ్రామాలకు చెందిన రైతుల కోతకు వచ్చిన వరిపంట ధాన్యం పంటలు దెబ్బతింది. వాడగళ్ల వల్ల కొన్ని చోట్ల గాలి దుమారంతో చెట్లు నెలకొరిగాయి.లోకారి కే 33/కేవి ప్రిప్రి పిల్టర్ పరిధిలో ఝరి అర్జుని పర్సవాడ కే కుండీ గ్రామపంచాయతీలలో మంగళవారం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరా లేక అర్జుని ఝరి ప్రభుత్వ ఆశ్రమ బాలబాలికల పాఠశాలాల విద్యార్థిని విద్యార్థులకు నీటి సమస్య ఎదురుయ్యాయింది. పంట కోతకు వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గొడ్డలితో నరికి.. భార్యను హత్యచేసి

## పారిపోయిన అత్యంత కిరాతకుడు భర్త మధరమోని బాబు

## అమృత మృతితో.. నోములలో అలుముకున్న విషాదఛాయలు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ) : గొడ్డలితో నరికి భార్యను దారుణంగా హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామంలో మంగళవారం జరిగింది. మంచాల సీఐ మధు తెలిపిన వివరాల ప్రకారం.. నోముల గ్రామానికి చెందిన మదరమోని బాబు, అమృత దంపతులు కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు నవీన్ కు పెళ్లవగా చిన్న పాప ఉంది. శివరాత్రి పండుగ రోజు బాబు ఇంటికి చుట్టాలు వచ్చారు. ఆ రోజు వాళ్ల ఇంట్లో గొడవ జరిగింది. మరుసటి రోజు నుంచి బాబుతో ఎవరూ మాట్లాడట్లేదు. బాబు వెయ్యి రూపాయలు అప్పు చేసి రెండు రోజులుగా తాగుతున్నాడు. బాబు ఇంటి పైనే ఒక్కడే ఉంటూ కిందికి వచ్చి భోజనం చేస్తుంటాడు. ఈరోజు ఉదయం టిఫిన్ చేయడానికి తండ్రి కిందికి రాకపోవడంతో చిన్న కుమారుడు భరత్ తీసుకెళ్లి ఇచ్చి పనిమీద బయటకెళ్లాడు. కోడలు పాపను పడుకోబెట్టడానికి తన గదిలోకి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన బాబు కోడలి గదికి తలుపు బయటి నుంచి పెట్టి మంచం మీద పడుకొన్న భార్యపై గొడ్డలితో దాడి చేసి చంపాడు. కోడలు పక్కింటి వారికి ఫోన్ చేయగా వచ్చి చూసే సరికి అమృత చనిపోయి ఉంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నేలకొండపల్లి మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో మొత్తం 225 మంది, సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల కేంద్రంలో 330 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ కేంద్రాలలో సీసీ కెమేరాల నిఘా లో పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థుల నెంబర్ల ను కేటాయించారు. ఏర్పాట్లు ను స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మెడికల్ సిబ్బంది ని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు లో ఉందని పేర్కొన్నారు. మౌళిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

# జాతరలో విషాదం..

**పసిపాప మృతిపై చర్యల డిమాండ్**

**- ఘటనపై హత్య కేసు నమోదు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ డిమాండ్**



చేవెళ్ల,ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన పసిపాప మృతి ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... మల్లన్న స్వామి దర్శనానికి వెళ్తున్న రజక కుటుంబాన్ని అడ్డుకోవడంతో జరిగిన దాడిలో రెండు నెలల శిశువు మృతి చెందడం బాధాకరమన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కుల వివక్షతో ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఫొటోగ్రాఫర్ పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

చిట్యాల ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర); తిరుమలగిరి కి చెందిన ఫోటోగ్రాఫర్ మధుపై మద్యం మత్తులో దాడి చేసి కెమెరాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని చిట్యాల మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవనబోయిన సైదులు ఆధ్వర్యంలో చిట్యాల ఎస్సై రవికుమార్ కు పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పా సుకేందర్ రెడ్డి,ఆవుల ఆనంద్,చొప్పరి లింగస్వామి,సిలువేరు కృష్ణ,నూనె యాదగిరి,చిర్రబోయిన రవి,గంజి వేణు,గుండాల లింగస్వామి,ఎద్దు శేఖర్,జట్టంగి శేఖర్,అవిశెట్టి మల్లేష్,శ్రీకాంత్,శ్రీధర్,బెక్కంటి సతీష్,మునగాల శ్రీకాంత్, శ్రీరామోజు నరేష్,చిరబోయిన రమేష్,పంగరేక్క ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అక్కన్నపేట సర్పంచ్ ఉప సర్పంచ్

ఉద్యమ భాగస్వామిగా ఏ సమస్య అయినా చర్చించి మాట్లాడుకుందామని విజ్ఞప్తి చేశారు.ఆందోళనలు ,ప్రేరేపిత నిరసనలు జరగకుండా సంస్థను కాపాడుకుంటూ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిస్తూ సంస్థ పురోగతికి కార్మికుల సంక్షేమానికి కృషి చేద్దామన్నారు.నేను మీతో కలిసి ఉన్న విద్యార్థి నాయకుడిగా, కార్మికుల సమస్యలపట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా మీకు విశ్వాసం ఇస్తున్నానన్నారు.మీ సమస్యలు చెప్పుకోవడానికి ఎల్లవేళలతలుపులు తెరిచి ఉంటాయని ముఖ్యమంత్రి మాటగా చెప్తున్నానన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమం సంస్థ పురోగతి ,ప్రయాణికుల సౌకర్యం మూడు ఎజెండాల మీద పని చేస్తుందని,కార్మికులంతా సహకరించాలని కోరారు.

# 'రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి'

**➔ పండ్ల మార్కెట్ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం శుభపరిణామం**

**➔ రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**

**➔ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**

**➔ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పండ్ల రసాలతో అభిషేకం**

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ): సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి యొక్క చిత్రపటానికి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కోహెడ ప్రాంతంలో సర్వేనెంబర్ 167 లో రాష్ట్ర ప్రభుత్వ 239 ఎకరాల పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు. మరోసారి రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రైతులు, వర్తకులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రైతు బాంధవుడిగా సీఎం రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని, త్వరలో శంకుస్థాపన చేపడతామని చెప్పారు. సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులకు పాలకవర్గం తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, పాలకవర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మీ, బండి మధుసూదన్ రావు, గణేష్ నాయక్, మచందర్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

**➔ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**➔ కుత్బుల్లాపూర్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం**

**➔ బహదూర్‌పల్లిలో యూత్ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా సత్కారం**



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యలపై తక్షణ స్పందనతో ముందుకు సాగుతామని శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో ఆయనను తాజా మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ప్రజల అవసరాలే పార్టీ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడమే లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా, దుండిగల్ సర్కిల్ బహదూర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు శివ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు, జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫ్యాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూడదని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంత్ రెడ్డి, సరిత, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలిత దేవి, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి వరంగల్ జిల్లా
బుధవారం, ఫిబ్రవరి 25 - 2026







## రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీపై ఉన్న ధ్యాస ..

# హెల్త్ సిటీపై లేదు ..!



- వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు పూర్తి చేయాలి
- బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహార దీక్షకు దిగుతాం

మాజీ మంత్రి హరీశ్‌రావు

2లో

## పదేళ్లలో చేసిందేమీ లేదు..

# అభివృద్ధిలో శూన్యం .. అసత్య ప్రచారంలో ప్రథమం

-మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై పశ్చిమ ఎమ్మెల్యే నాయిని ధ్వజం



3లో

## ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద

# నిషేధాజ్ఞలు




-వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

3లో

# రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ధ్యాస.. హెల్త్ సిటీపై లేదు..

**వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు పూర్తి చేయాలి**

**బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహారదీక్షకు దిగుతాం**

**నాడు కేసీఆర్ హయాంలో ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసిన ఎంజీఎం ఆసుపత్రి.. నేడు కాంగ్రెస్ పాలనలో ఎలుకలు, పందికొక్కులకు అడ్డాగా మారింది.**

**బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులు, అక్రమ అరెస్టులు మానుకొని ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడం పై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి**

**రేవంత్ రెడ్డి ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా..?**

**కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే నిర్లక్ష్యం : హరీష్ రావు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) :** వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోందని హరీష్ రావు అన్నారు. 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సింది. కేసీఆర్ ఉండి ఉంటే ఈ పాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేది.

కానీ కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదు. రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ. కేసీఆర్ కట్టిన ఈ హెల్త్ సిటీ మీద లేదు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి.రోగుల బంధువుల కోసం కేసీఆర్ ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించింది.రోడ్ నెట్‌వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ నిర్లక్ష్యం. ఈ హెల్త్ సిటీకి ఎన్ని నిధులు కావాలో బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి పెట్టింది.

## ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు..?

కానీ మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారు. 2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలి. ఇంతవరకు రిక్రూట్‌మెంట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా..? నోటిఫికేషన్ ఇచ్చారా..? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు..? పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా..? లేక బస్తీ దవాఖానానా..? ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో బస్తీ దవాఖానాలు పెట్టాం. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండి. వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలి. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహారదీక్షకు దిగుతాం. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా మారిందని హరీష్ రావు అన్నారు. వరంగల్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అసలు సోయి ఉందా.. ? ఎంజీఎం పరిస్థితి చూస్తే వార్తలు రాసి రాసి పత్రికా విలేకరులే విసిగిపోయారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు వరంగల్ వచ్చినా ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా..? అని హరీష్‌రావు ప్రశ్నించారు.

రెండున్నరేళ్లలో ఆరోగ్య మంత్రి అటువైపు వెళ్లారా..? ఎంజీఎం ఇప్పుడు ఎలుకలు, పందికొక్కులకు నివాసంగా మారింది. వీల్ చైర్లు, స్ట్రెచర్లు, మంచాలు లేవు. టెస్టులకు మెటీరియల్ లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎంజీఎంలో 250 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేశాం. కానీ ఇప్పుడు ఆపరేషన్ థియేటర్లలో ఏసీలో నీళ్లు కారుతున్నాయని థియేటర్లనే మూసేశారు. రోగులను హైదరాబాద్ కు పంపిస్తున్నారు. మేము కేథలాబ్ లు, మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మీ చేతిలో పెడితే, వాటిని నడిపించే సత్తా కూడా మీకు లేదన్నారు.

## పాత కబుర్లనే తీపి కబుర్లుగా..

ఎక్స్‌రే మిషన్లు పనిచేయవు. ఆయుష్ ఆసుపత్రిలో మందులు లేవు. ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. పాత కబుర్లనే తీపి కబుర్లుగా సీఎం చెప్తున్నారు. ఖమ్మం జిల్లాలో



మైసయ్య అనే రిటైర్డ్ ఎస్పై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే పీఆర్సీ అమలు చేసి, బకాయిలు చెల్లించండి.

వరంగల్‌లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్‌ను, ఆమన్‌గల్లులో బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి కట్టు రేవంత్ రెడ్డి. ఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుంది. కేసీఆర్ మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్ తో కడుతున్న ఈ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులివ్వాలి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ స్కీమ్ తెచ్చిందని.. ఉద్యోగులకు 1% కంట్రిబ్యూషన్‌తో, జర్నలిస్టులకు పూర్తిగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించాం. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం జర్నలిస్టులను చూస్తేనే విసుక్కుంటోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. .. కేసీఆర్ 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి అయినా కేటాయించిందా..? అని ప్రశ్నించారు.

రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డ్ ఇచ్చారా..? జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు హరీష్ రావు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని.. లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌కు సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ పర్యటనలో హరీష్ రావు వెంట మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

ఎగ్జామ్స్ సజావుగా నిర్వహించడమే లక్ష్యం
పటిష్టమైన పోలీసు బందోబస్తు
163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు
25 నుండి మార్చి 18 వరకు నిషేధాజ్ఞలు అమలు
వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర):** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా,సాఫీగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రకటించారు. జిల్లా పరిధిల్లోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) ఈనెల 25 నుండి మార్చి18 వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్న వేళల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల కొనసాగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ముగిసే వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడి ఉండరాదని హెచ్చరించారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలపై నిషేధం అమలులో ఉంటాయన్నారు.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు ఈనెల 25 నుండి




మార్చి18 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మూసివేయాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని కొత్వాల్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## పదేళ్లలో చేసిందేమీ లేదు..

అభివృద్ధి పనుల్లో శూన్యం - అసత్య ప్రచారాల్లో ప్రథమం..

మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు..



**వరంగల్ /హన్మకొండ ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు.పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు. చేసిన పనులు లేకపోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోంది. పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు.

వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా? మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు.

బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి దశ దాటలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. "సలహాలు ఉంటే ఇవ్వండి. ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు" అని అన్నారు. పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి.మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు రౌడీలు రాజ్యమేలు తారని.చదువుకున్న విజ్ఞవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,జిల్లా గ్రా మెంబెర్ పల్లకొండ సతీష్,ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్,బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్,లక్ష్మారెడ్డి,నాయకులు నలుబోల సతీష్,సుగుణాకర్ రెడ్డి, తడుక సుమన్,పున్నం, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల శాంతి కళ్యాణం..



**వరంగల్ ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర):** గ్రేటర్ వరంగల్ 34 డివిజన్ శివనగర్లో కన్నుల పండుగగా శ్రీ శివపార్వతుల శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల శాంతి కళ్యాణం వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. డివిజన్ నుండి భారీగా భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం స్వీకరించి పునీతులయ్యారు. కళ్యాణమనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో భవన సమితి అధ్యక్షుడు వద్నాల మల్లయ్య, కన్వీనర్ వద్నాల సదానందం , ప్రధాన కార్యదర్శి బూదారపు భాస్కర్, కోశాధికారి పాశికంటి రవికుమార్, పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు, చామంతుల బిక్షపతి, పాశికంటి రాజేశ్వరరావు,ఊరుగొండ సారంగపాణి తౌటం మధు, బైరి శ్యాంసుందర్, కూచన రాజేశ్వరరావు రా పెళ్లి చంద్రమౌళి, చిదురాల రాజలింగం, వైట్ల కుమారస్వామి, దాసి సురేందర్, మిట్టపల్లి కోటేశ్వర్, బత్తుల సత్యం, కోడం సుధాకర్, కస్తూరి శ్రీనివాస్, రాగుల శ్యాంసుందర్, పులిపాటి భాస్కర్, పూజారులు అభిషేక్ శర్మ, ధనుష్ శర్మ, కృష్ణ శర్మ, ఇతర కార్యవర్గ సభ్యులు, భక్తులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ఇంటర్ పరీక్షలురాయండి

వరంగల్, ఫిబ్రవరి 24 ( విజన్ ఆంధ్ర ) : నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని గోపాలపురం కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు విద్యార్థులు భయాందోళనలు వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాల వద్దకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

## ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాలి

## సీఐ రాజగోపాల్



**సంగెం ఫిబ్రవరి 24 విజన్ ఆంధ్ర :** రోడ్డు ప్రమాదాల నివారణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ రాజగోపాల్ తెలిపారు. యువత, విద్యార్థులు అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన అర్రైవ్ అలైవ్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో విద్యార్థులకు, యువతకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్వతగిరి సీఐ రాజగోపాల్ హాజరై విద్యార్థులను యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులు జాగ్రత్త: కొందరు తల్లిదండ్రులు మైనర్లకు కూడా అత్యదునిక బైకులు కొనిస్తున్నారు. లైసెన్స్ లేకున్నా వేగంగా వెళుతూ వారు ప్రమాదాల బారిన పడడంతో పాటు ఇతరులను ప్రమాదంలోకి పెడుతున్నారు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని కాపాడుకుంటూనే, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా బాధ్యతగా, వ్యవరించాలని కేవలం థ్రిల్ కోసం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

**వరంగల్ /వర్ధన్నపేట.ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర):** వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ





**వరంగల్ ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) :** హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామ 11వ వార్డు సభ్యులు బరిగెల స్వామి గారి తండ్రిగారైన కొమ్మాలు మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.
రిజె ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం పున్నెలు నుంచి పంథిని రైతుల కోసం రోడ్డు పనులు జరుగుతుండగా స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, జేబీఎం జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, బండి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, యాకర సాంబయ్య, సమ్మెట రాజు, చిర్ర శ్రీనివాస్, మేకల సుధాకర్, బరిగెల ప్రసాద్, మేకల ప్రశాంత్, గద్దెల సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

## కలెక్టర్ కు వినతిపత్రం అందించిన జర్నలిస్టు నాయకులు



**హనుమకొండ , ఫిబ్రవరి 24 (విజన్ ఆంధ్ర ) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్ట్ లతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటేషన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు పిలుపునిచ్చాయి.అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్ట్ లతో పాటుగా మిగతా యూనియన్ ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డెస్క్ జర్నలిస్టులకు గతంలో వలే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె
రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, బిఆర్ లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలిస్టులు శంకేషి శంకర్ రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్,బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్,సంపత్ రావు, కిరణ్ రెడ్డి,పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్,శ్రీకాంత్, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## మతసామరస్యానికి ప్రతీక రంజాన్: ఎలిశాల రాజేష్

**వరంగల్ / వర్ధన్నపేట, ఫిబ్రవరి 24(విజన్ ఆంధ్ర):**హిందూ ముస్లింలు సోదరభావంతో మెలగడమే నిజమైన భారతీయత అని, మతసామరస్యానికి రంజాన్ మాసం ఒక గొప్ప వేదిక అని తెలంగాణ జన సమితి (ంజీూ) వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎలిశాల రాజేష్ పేర్కొన్నారు.మంగళవారం ఇల్లంద గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. కఠినమైన నియమ నిష్టలతో, భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు అభినందనీయమని కొనియాడారు. "హిందూ ముస్లిం భాయ్ భాయ్" అనే నినాదంతో అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆసిఫ్, చోటే, ఫయాజ్ మరియు గ్రామానికి చెందిన పలువురు ముఖ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విందు అనంతరం ముస్లిం సోదరులు రాజేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న సర్పంచ్

## జేసీబీ,మూడు ట్రాక్టర్లు సీజ్

## నలుగురిపై కేసు నమోదు

## తప్పుడు ప్రచారాన్ని ఖండించిన గీసుగొండ సీఐ విశ్వేశ్వర్

**వరంగల్ /గీసుకొండ ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) :** కొమ్మాల జాతర అభివృద్ధి పనుల నెపంతో సూర్య తండా గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ కట్ట నుంచి అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానిక సర్పంచ్ రాఘవేంద్ర అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవడంతో ఈ వ్యవహారం బయటపడింది.జేసీబీ సహాయంతో మట్టిని తవ్వి మూడు ట్రాక్టర్లలో తరలిస్తున్న వారిని సర్పంచ్ నిలదీశారు.

ఎవరి అనుమతితో మట్టి తరలిస్తున్నారని ప్రశ్నించగా, సీఐ అనుమతితోనే మట్టి రవాణా చేస్తున్నామని నిర్వాహకులు బుకాయించినట్లు సమాచారం.దీనిపై సర్పంచ్ రాఘవేంద్ర గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్‌ను సంప్రదించి ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న సీఐ డి.విశ్వేశ్వర్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే మట్టి తవ్వి తరలిస్తున్నట్లు నిర్ధారించి ఒక





జేసీబీ, మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేశారు. అక్రమంగా మట్టి తరలిస్తూ అరెస్ట్ అయిన నిర్వాహకులు

## మట్టి తరలింపున కు పోలీస్ శాఖకు సంబంధం లేదు...

పోలీస్ శాఖ అనుమతులు పొంది మట్టి రవాణా చేస్తున్నట్లుగా కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని,అందులో ఎటువంటి నిజం లేదని గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ స్పష్టం చేశారు. మట్టి తవ్వకం, రవాణాకు సంబంధిత రెవెన్యూ, గనుల శాఖల అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అక్రమ మట్టి తరలింపులపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ ఘటనలో బుక్క వేణు, నాయనబోయిన రాజు, తుత్తూరు రవి, బూర్గుల కొమురయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# దళితుల ఇళ్లను కూల్చబోం..

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయానినికినగర కమిషనర్ హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర) :** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారి కార్యాలయంకు వరంగల్ మహానగర పాలక కమీషనర్ చాహత్ బాజుపాయ్ గారు హాజరై నగరంలోని భద్రకాళి అమ్మ వారి దేవాలయం పక్కన ఉన్న చెరబందరాజు నగర్ దళిత కుటుంబాలకు వారి ఇండ్లను ఎలాంటి నష్టం జరగనీయబోమని,కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

సోమవారం నాడు వరంగల్ కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు వచ్చిన విషయం విదితమే నగరంలోని 11వ డివిజన్ చెరబందరాజు నగర్ దళిత కుటుంబాలు చైర్మన్ గారికి మమ్మల్ని దేవాదాయ శాఖ అధికారులు, పూజారులు,నగర కార్పొరేషన్ అధికారులు మాడ వీధుల పేరుతో మా కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,త్రాగునీరు, కరెంటు తదితర సౌకర్యాలు కల్పించడం లేదని వాపోయారు.స్పందించిన చైర్మన్ చెరబందరాజు నగర్ సందర్శించడం జరిగింది. దళిత కుటుంబాల దగ్గరకు రావాలని నగర కమీషనర్ గారికి ఫోన్ ద్వారా కోరగా అందుబాటులో లేని కారణంగా రాలేకపోవడంతో వెంటనే హైదరాబాదు రావాలని చైర్మన్ గారు కమీషనర్ ను కోరారు.స్పందించిన కమీషనర్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్



కార్యాలయంకు మంగళవారం హాజరై దళిత కుటుంబాలను మా నుండి ఇబ్బందులకు గురిచేయమని,వారికి కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలతోనే హక్కులు సాధ్యం : చుంచు రాజేందర్

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు!.నగరంలోని చెరబందరాజు నగర్ కాలనీ దళిత కుటుంబాలకు ఎటువంటి నష్టం జరగనియబోమని నగర కమీషనర్ గౌరవ చైర్మన్ గారికి తెలపడం,సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం హర్షించదగిన విషయమన్నారు.నగరంలో పేద దళిత కుటుంబాల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి,భూ కబ్జాదారుల నుండి వారి భూములను కాపాడి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని అన్నారు.ఇటువంటి సమస్యలపై దృష్టి సారించాలన్నారు.అట్టడుగున ఉన్న కుటుంబాలకు డిబిఎఫ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ సత్య శారద సమీక్ష



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర)** :వరంగల్ కలెక్టర్ డా. సత్య శారద కలెక్టరేట్ లో మంగళవారం గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి మార్చి 8 వరకు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పోలీస్, ఆరోగ్య, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, పౌర సంబంధాల, అగ్నిమాపక తదితర శాఖలు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణలు, చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయం, అన్నదాన కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని సూచించారు.

సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు దిశా నిర్దేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి24(విజన్ ఆంధ్ర):** రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీధర్ సుమన్, ఆర్టీసీ డిఎం మేనేజర్ అర్పిత, డిఎంహెచ్ ఓ సాంబశివరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.